




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :266 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 06 - ఏప్రిల్ - 2026


## జగన్‌పై మంత్రుల ఫైర్.. తుగ్లక్‌తో పోలుస్తూ తీవ్ర విమర్శలు



"తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదు. కానీ, జగన్‌ను చూస్తే ఆయనే గుర్తొస్తున్నారు.

చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులుండవని హెచ్చరించారు.

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తొస్తోందని పార్థసారథి వ్యంగ్యాస్త్రాలు సంధించగా, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదని అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. "తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదు. కానీ, జగన్‌ను చూస్తే ఆయనే గుర్తొస్తున్నారు. మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణి వల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారు" అని మండిపడ్డారు. మిగతా..2లో

## కొమురం భీం జిల్లాలో వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి.. మరో ఏడుగురి పరిస్థితి విషమం



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి.

కొమురం భీం జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది.

బతుకుదెరువు కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఒక నిరుపేద కూలీ వడదెబ్బకు బలయ్యాడు.

లింగాపూర్, ఏప్రిల్ 5: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. కొమురం భీం జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బతుకుదెరువు కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఒక నిరుపేద కూలీ వడదెబ్బకు బలయ్యాడు. ఈ ఘటన లింగాపూర్ మండలంలోని గోండ్ గూడ గ్రామంలో జరిగింది. ఈ ఏడాది నమోదవుతున్న రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు సామాన్యుల ప్రాణాలు హరిస్తున్నాయి. గోండ్ గూడ గ్రామానికి చెందిన ఆత్రం అక్బర్షావ్ (32) అనే యువకుడు మిగతా..2లో

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్.. 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక



- జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది.

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు

## ఆ ఐదు తీర్మానాలు

# పరిష్కరించాల్సిందే

- సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.
- కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు.
- పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు.



హైదరాబాద్: సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా కవిత మాట్లాడారు. మిగతా..2లో

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి...

## అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ

- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు.
- తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు.



భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ కు 'బబ్బర్ షేర్' ప్రచారం

## మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు

- అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్
- తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వ్యాఖ్య



ఢిల్లీ : అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా, ఆయన్ను వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. "అసోంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గర్గ్ రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మిగతా..2లో

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది



- బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీజేపీ మహావిజయంతో ప్రజల్లో భరోసా పెరుగుతుంది: ప్రధాని మోదీ

ఢిల్లీ : బంగాల్‌లో ఈసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు.

## 'ప్రతీకారం తీర్చుకోవడానికి

# ఓటు వేయండి

- ప్రజలకు మమతా బెనర్జీ పిలుపు ఎస్ ఐఆర్ లో పేర్లు తొలగించడంపై మమతా ఆగ్రహం
- ఎస్ ఐఆర్ కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపు



అమరావతి :అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐఆర్ )పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎస్ ఐఆర్ ప్రక్రియలో అనేక మంది పేర్లు తొలగించారని ఆరోపించారు. అయితే, ప్రజల పేర్లను తొలగించినందుకు ప్రతీకారం తీర్చుకోవడానికి, అలాగే ఎస్ ఐఅర్ కు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాల్లోనే మీ ప్రతిస్పందన కనిపించాలన్నారు. అలాగే ఎస్ ఐఆర్ లో పేర్లు గల్లంతైన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా సూచించారు. మిగతా..2లో

## ఏపీ తీర ప్రాంతంలో చేపల అక్రమ వేట..

## తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..




- ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## నీటి సంరక్షణపై 100 రోజుల యాక్షన్ ప్లాన్

# ప్రకటించిన సీఎం చంద్రబాబు..

- నీటి సంరక్షణ- జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.
- ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించారు.
- ఏపీ ప్రభుత్వం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమాన్ని చేపడుతోంది.



అమరావతి: నీటి సంరక్షణ- జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నీటి సంరక్షణకు యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ మేరకు సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ(ఆదివారం) రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు మిగతా..2లో

## ద్వారకాతిరుమలలో

# సిబ్బంది చేతివాటం

మూడు కత్తెర్ల మాటున దాగున్న "బ్లేడుల" వ్యవహారం!

- ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల ఆలయ సిబ్బంది మరోసారి చేతివాటం
- మూడు కత్తెర్ల టిక్కెట్ల స్థానంలో పూర్తి క్షవరం టికెట్లు
- బ్లేడ్లను పక్కదారిలో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నా సిబ్బంది



అమరావతి : ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక్కడకు వచ్చే భక్తులు కేశఖండనశాలలో స్వామివారికి తలనీలాలు సమర్పించి తమ మొక్కలు తీర్చుకుంటారు. పెద్ద తిరుపతి వెళ్లలేని భక్తులు సైతం ఇక్కడే మొక్కలు చెల్లించుకుంటారు. ఇందులో కొందరు మూడు కత్తెర్లు ఇస్తే, ఇంకొందరు పూర్తి క్షవరం ఇస్తుంటారు. దీన్నే అదునుగా సిబ్బంది తీసుకుంది. అసలేం జరిగిందంటే? ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల ఆలయ సిబ్బందికి చేతివాటం ప్రదర్శించడం వెన్నతో పెట్టిన విద్య. దీంతో భక్తులకు క్షవరాలు చేసేందుకు మిగతా..2లో

### మొదటి పేజి తరువాయి

## ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుంది

ఈ ఎన్నికల తర్వాత బంగాల్ నుంచి భయం పారిపోతుందన్నారు. కూచ్ బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, టీఎంసీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల తర్వాత టీఎంసీ పాపాల లెక్కతేల్చటమే కాకుండా బాధ్యులైన వారికి శిక్ష తప్పదని ప్రధాని మోదీ హెచ్చరించారు. "పోలింగ్ రోజు టీఎంసీ గూండాలు మిమ్మల్ని ఎంత(ప్రజలను) బెదిరించినా కూడా చట్టంపై నమ్మకం ఉంచాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ నుంచి భయం పారిపోతుంది. బీజేపీ మహావిజయంతో భరోసా పెరుగుతుంది. ఈసారి ఎన్నికల తర్వాత వారి (టీఎంసీ)పాపాల లెక్క పూర్తిగా తేలుస్తాం. వెతికి వెతికి మరీ లెక్కిస్తాం. మే 4వ తేదీ తర్వాత చట్టం తనపని తాను చేస్తుంది. ఎంత పెద్ద గూండా అయినా సరే ఈసారి శిక్ష తప్పదు."

## ద్వారకాతిరుమలలో సిబ్బంది చేతివాటం
## మూడు కత్తెర్ల మాటున దాగువున్న "బ్లేడుల" వ్యవహారం!

ఉపయోగించే బ్లేడ్లను సైతం వదలడం లేదు. మూడు కత్తెర్ల టిక్కెట్ల స్థానంలో పూర్తి క్షవరం టికెట్లు ఇస్తున్నారు. బ్లేడ్లను మిగిల్చుకుంటున్నారు. మూడు కత్తెర్లు టికెట్లు అడిగితే పూర్తి క్షవరం టికెట్లు ఇస్తుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. ఇదేంటని సిబ్బందిని ప్రశ్నిస్తే ఏ టికెట్టు అయినా ఫర్వాలేదని చెబుతున్నారు. మీరు అనుకున్న విధంగానే మొక్కు చెల్లించుకోవచ్చని సిబ్బంది అంటున్నారని భక్తులు వాపోతున్నారు. మతలబు జరుగుతుంది ఇలా : పూర్తి క్షవరం టికెట్ ధర రూ.25, అలాగే మూడు కత్తెర్ల టికెట్ ధర రూ.25. రెండు టికెట్ల ధరలు కూడా ఒకేలా ఉంటాయి. ఏ టికెట్టు ధర ఎంత అనేది వివరంగా ఉంటుంది. అయితే పూర్తి క్షవరం టికెట్టుపై భక్తులకు బ్లేడు ఇస్తారు. మూడు కత్తెర్ల టికెట్

## జగన్‌పై మంత్రుల ఫైర్.. తుగ్లక్‌తో పోలుస్తూ తీవ్ర విమర్శలు

చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులుండవని హెచ్చరించారు.

### అమరావతిపై జగన్‌కు ఎందుకంత కక్ష?: మంత్రి అచ్చెన్నాయుడు

మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. "తెలుగు జాతిపైనా, అమరావతిపైనా జగన్‌కు ఎందుకంత కక్ష? మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించి, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు" అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన అన్నారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు .

## ఆ ఐదు తీర్మానాలు పరిష్కరించాల్సిందే

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..'సింగరేణిపై రేవంత్ సర్కార్‌కు అవగాహన లేదు. నైనీ బ్లాక్‌కు సంబంధించి మన కార్మికులు చేసిన ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆ బాధ, ఆక్రోశంతోనే సింగరేణిలో 13 వేల మంది కార్మికులు ఎక్కువగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రధాని మోదీ లేబర్ కోడ్ పేరుతో నాలుగు నల్ల చట్టాలు తెస్తే.. ఆ చట్టాలను తమ రాష్ట్రంలో అమలు చేసేది లేదని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. అలాంటి నిర్ణయం తీసుకున్న ఆమెకు మనం సెల్యూట్ చేయాల్సిందే. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయటం లేదు. కానీ మన రాష్ట్రం మాత్రం ఈ చట్టాలను అమలు చేయమని చెప్పే విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారు. ఇవాళ్టి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధానంగా ఐదు తీర్మానాలు చేసుకున్నాం. ఈ సమావేశంలో చర్చించి చేసిన తీర్మానాలను లేఖ రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తాం. తెలంగాణకు సింగరేణి ప్రాణపదం. కచ్చితంగా సంస్థను కాపాడుకుంటాం. 70 ఏళ్ల వయసులో మా హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌పై రౌడీ షీట్ పెట్టారు. ఆయన పెద్ద రౌడీ అని ప్రభుత్వం అనుకుంటే మేము చిన్న రౌడీలం. మాతోపాటు ధర్మసమాజ్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కూడా జత చేరాయి. మా రౌడీల గుంపును తట్టుకోవటం ప్రభుత్వం వల్ల కాదు. ఈ కార్యక్రమాన్ని ఏదో రాజకీయ కార్యక్రమం లాగా కాదు.. సింగరేణి సంస్థను కాపాడుకోవాలనే ఉద్దేశంతో పెట్టాం. మరో 20 రోజుల్లో కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం. మేము తీర్మానం చేసిన అంశాలకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలి. లేదంటే రాజకీయ పార్టీగా ఏర్పడిన తర్వాత బొగ్గుబాయి బాట పడుతాం. అదే విధంగా సమ్మెకు కూడా వెనుకాడబోం. మాతో, సింగరేణితో పెట్టుకోవద్దు. రాజకీయ పార్టీగా వచ్చిన తర్వాత ప్రజలకు మంచి చేసే కొత్త తరహా రాజకీయాలు ఎలా ఉంటాయో చూపించబోతున్నాం' అని కవిత చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్..
## 100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక

ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

## కొమురం భీం జిల్లాలో వడదెబ్బతో
## ఉపాధి కూలీ మృతి.. మరో ఏడుగురి పరిస్థితి విషమం

రెండు రోజుల క్రితం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులకు వెళ్లాడు. పనిలో ఉన్న సమయంలో తీవ్రమైన ఎండ ప్రభావానికి గురై, ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మృతి చెందాడు. కుటుంబ భారమంతా మోయాల్సిన యజమాని ఇలా అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.మరోవైపు అదే గ్రామానికి చెందిన మరో ఏడుగురు కూలీలు కూడా వడదెబ్బ బారిన పడ్డారు. పని ముగించుకుని ఇంటికి చేరిన తర్వాత వారికి వాంతులు, తలతిరగటం వంటి లక్షణాలు కనిపించాయి. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వెంటనే జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఎండలో వెళ్లేవారు తలపాగా ధరించాలని, ఎప్పటికప్పుడు నీరు తాగుతూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఏపీ తీర ప్రాంతంలో చేపల అక్రమ వేట..
## తమిళనాడు బోట్లపై ఏపీ ప్రభుత్వం ఆగ్రహం..




నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమిళనాడు బోట్లను ఎదుర్కొనేందుకు టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దింపినట్లు మంత్రి వెల్లడించారు. మన రాష్ట్ర మత్స్య సంపదను తమిళనాడు మత్స్యకారులు కొల్లగొడుతున్నారని.. అందుకే ఆధునిక స్పీడ్ బోట్ల సహాయంతో టాస్క్ ఫోర్స్ గస్తీ కాస్తోందని పేర్కొన్నారు. మెరైన్ బోట్ల ద్వారా చేపల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మరీ ఏపీ మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తూ అనుమానాలు సృష్టిస్తోందని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్‌కి 7.5 ఎకరాలు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. పులికాట్‌లో పూడిక తొలగించేందుకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కృష్ణపట్నం పోర్ట్ వద్ద జెట్టీల ఏర్పాటుకూ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీ తీరంలో తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ఆగడాలు, అక్రమ చేపల వేటని అస్సలు ఊపేక్షించవద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని మెరైన్ ఐజీ గోపీనాథ్ తెలిపారు. దీంతో తీరంలో 24గంటలూ గస్తీ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 4 బోట్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర గస్తీ కాస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో 4 బోట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఐజీ వెల్లడించారు. ఇటీవల కాలంలో మూడు ఇతర రాష్ట్రాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌లో మెరైన్ ఐజీ గోపీనాథ్, డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, గొట్టిపాటి చెంచుబాబు, శ్రీధర్, శ్రీనివాసులు, బాలిరెడ్డి పర్యటించారు. సముద్రంలో సుమారు 30 నాటికల్ మైళ్లు బోటులో వెళ్లి పరిశీలించారు.

# 'ప్రతీకారం తీర్చుకోవడానికి ఓటు వేయండి'

### మొదటి పేజి తరువాయి

ముర్షిదాబాద్ లోని సంషేర్‌గంజ్ జరిగిన ఎన్నికల సభలో మమతా బెనర్జీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా తొలగింపునకు కేంద్ర ప్రభుత్వాన్ని పరోక్షంగా బాధ్యులుగా చూపిస్తూ మమత విమర్శించారు. ధైర్యం ఉంటే నేరుగా పోటీ చేయాలని వ్యాఖ్యానించారు. అలాగే, కొందరు బూత్ ఏజెంట్లు ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీ ప్రయోజనాలను కాపాడాలని కోరారు. కొన్నిచోట్ల ఈవీఎం యంత్రాల పనితీరుపై కూడా ఆమె అనుమానాలు వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో యంత్రాలు పనిచేయకుండా చేసే ప్రయత్నాలు జరుగుతాయని ఆరోపించారు. అలాంటి సందర్భాల్లో మరమ్మతులు చేయకుండా కొత్త యంత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేయాలని కార్యకర్తలను ఆదేశించారు.



### 'వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిలిచా'

ముస్లింల ప్రయోజనాల కోసం తాను పోరాడుతున్నానని, వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిలిచినట్లు మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కానీ ఈ విషయంలో బీజేపీ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. అయితే, వక్ఫ్ చట్ట అమలుతో ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రాణనష్టాలు జరిగినట్లు గుర్తుచేశారు. అయితే, ఆ హింసాత్మక ఆందోళనలకు టీఎంసీ ప్రేరేపిస్తోందని బీజేపీ ఆరోపించింది. ఈ ఆరోపణలను సైతం మమతా ఖండించారు.

టీఎంసీ పాలనలో ఉద్యోగ అవకాశాలు పెరిగాయి!

ఇదిలా ఉండగా, టీఎంసీ పాలనలో మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన యువతకు విద్యా అవకాశాలు పెరిగాయని మమతా పేర్కొన్నారు. వారు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు. అయితే, సమాజం పురోగమిస్తోందని, కానీ ప్రత్యర్థి పార్టీలు దాన్ని సహించలేకపోతున్నాయని మమతా తెలిపారు. టీఎంసీ వరుసగా నాలుగోసారి పదవిలోకి వస్తే, మహిళల కోసం అమలు చేస్తున్న లక్ష్మీర్ భండార్ పథకాన్ని కొనసాగిస్తామని, జీవితకాల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నిరుద్యోగ యువత కోసం ప్రారంభించిన బంగ్లార్ యువ సాథి పథకం కింద నెలకు రూ.1500 చొప్పున సహాయం అందిస్తామని తెలిపారు.

### అలాగైతే ముందు వాళ్లే రాజీనామా చేయాలి!

అసెంబ్లీ ఎన్నికల కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని మమత పేర్కొన్నారు. ఎన్నికల సంఘం దాదాపు 500 మంది అధికారులను బదిలీ చేసిందని, ఎన్నికల తర్వాత పనులు మళ్లీ ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, ఎన్నికల సంఘం చర్యలపై కూడా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఐఆర్ పేరుతో కొంత మంది ఓటర్లను బెదిరిస్తున్నారని, మరికొందరిని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో చొరబాటుదారుల పేర్లు ఉంటే, గతంలో ప్రధానమంత్రి, హోంమంత్రి కూడా వారి ఓట్లతోనే గెలిచారని మమతా అన్నారు. కాబట్టి వారే ముందుగా రాజీనామా చేయాలని వ్యాఖ్యానించారు. అదేవిధంగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉపయోగించిన జాబితానే ఈసారి ఎందుకు ఉపయోగించలేదని మమతా ప్రశ్నించారు.

### బంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరం

కాగా, బంగాల్ లో 294 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా అధికార, విపక్ష పార్టీలు పావులు కదుపుతు ముందుకు సాగుతున్నాయి.

# నీటి సంరక్షణపై 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించిన సీఎం చంద్రబాబు..

### మొదటి పేజి తరువాయి

కీలక బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..'నీటిభద్రత- సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో 100 రోజుల కార్యాచరణ రేపటి నుంచి జులై వరకు సాగుతుంది. నీటి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యతే కాదు.. ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలి. దీనికి సాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలి. ప్రతి చుక్కనూ ఒడిసి పట్టుకోవాలి.. ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి. భూగర్భ జలాలను పెంచాలి. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలి. ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలి. ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలి. జులై 10 నుంచి 14 జులై మధ్య పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలి. 100 రోజుల్లో ఈ పనులు చేపట్టాలి. ఆ తర్వాత వర్షాలు పడతాయి. భూగర్భ జలాలనూ సంరక్షించుకోవాలి. నీటి భద్రత చేపట్టాలి. రిజర్వాయర్లలో నిండుగా నీళ్లున్నాయి. గతానికంటే భూగర్భ జలాలు పెరిగాయి. నీటి భద్రత ఇవ్వగలిగితే.. మిగిలిన రంగాల్లో అభివృద్ధి దానంతటికి అదే జరుగుతుంది. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వేసవికి ముందు 6 మీటర్లు, వర్ష కాలం తర్వాత 3 మీటర్ల లోతున భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి.. ప్రతి చుక్కనూ సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో 8.7 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నాయి. కనీసం 1.5 మీటర్ల మేర గ్రౌండ్ వాటర్ పెంచాలి. జలధార అని పేరు పెట్టి నీటి భద్రత, సంరక్షణ చర్యలను అన్నమయ్య జిల్లా అద్భుతంగా చేపట్టింది. భూగర్భ జలాలను పెద్దఎత్తున పెంచారు. స్థానికంగా ఉన్న జలవనరులను వినియోగించుకున్నారు. అన్ని చెరువులను నింపారు.. భూగర్భ జలాలను పెంచారు. అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి. పూడిక తీత పనులు చేపట్టాలి. గుర్రపు డెక్క తొలగించాలి. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలి. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు, ముంపును అరికట్టవచ్చు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి. కొత్త స్ట్రక్చర్లు నిర్మాణం చేపట్టాలి. భూగర్భజలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలి. ఆయా సాగునీటి సంఘాల పరిధిలో నీటి లభ్యత ఏ మేరకు ఉందో అంచనా వేసుకోవాలి. ఎంత డిమాండ్ ఉందో లెక్కలు వేసుకోవాలి. మైక్రో ఇరిగేషన్ పెంచాలి.. వృథాగా నీరు పోకుండా చూడాలి. 100 రోజుల్లో మిషన్ అప్రోచ్‌తో పని చేయాలి. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. కొద్దిపాటి శ్రద్ధ పెడితే నీటి సమస్య లేకుండా చేయవచ్చు. కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్నారు. ఇప్పుడు హార్టికల్చర్ హబ్‌గా మారింది. పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా చేపడుతున్నాం. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగా వంటి ప్రాజెక్టులను ఎన్టీఆర్ హయాంలో చేపట్టాం. ఇప్పుడు పోలవరం



సహా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేస్తూ నదీ జలాలను సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. సాగునీటి సంఘాలు కూడా అదే తరహాలో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. వర్షపునీరు సంరక్షించుకోగలిగితే మంచి ఫలితాలు వస్తాయి. 2024 మే నుంచి 2025 మే వరకూ 2.20 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి.. అంటే 200 టీఎంసీల నీటిని పెంచుకోగలిగాం. ప్రజాచైతన్యం.. ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి' అని చంద్రబాబు సూచించారు. కాగా, నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యతపై సోమవారం నాడు తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరై నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారు.

# కాంగ్రెస్ కు 'బబ్బర్ షేర్' ప్రచారం- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు

### మొదటి పేజి తరువాయి

మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా కాంగ్రెస్ సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. 6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం. తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే మొదటిపని నెలవారీ నగదు బదిలీ కింద ప్రతి మహిళ ఖాతాలో డబ్బు జమ చేస్తాం. చిరు వ్యాపారం చేయాలనుకునే మహిళల ఖాతాలో 50వేలు జమచేస్తాం. కాంగ్రెస్ బబ్బర్ షేర్ ప్రచారం చేస్తున్నాడని మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు"

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు**

హిమంత క్షమాపణలు కోరినా, ఆయనపై చర్యలు తప్పవని స్పష్టం

హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందని అన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా, ఆయనపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. "మీ ముఖ్యమంత్రి 24 గంటలూ అర్థం లేని మాటలు మాట్లాడుతూనే ఉంటారు. కాంగ్రెస్ నాయకులు అసోంను విభజించడానికి ఎప్పుడూ చూడలేదు. వారు ఎప్పుడూ ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించలేదు. అయితే, మీ ముఖ్యమంత్రి మాత్రం నిరంతరం రాష్ట్రాన్ని విభజించి, ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. హిమంత బిశ్వ శర్మ అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆయన భారతదేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి కాబట్టే ఇలా చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోని 'సింహాలు' తనను జైలులో పెడతారని ఆయనకు తెలుసు."



**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు**

అసోం ప్రజల ప్రయోజనాల కంటే, కొన్ని కార్పొరేట్ గ్రూపుల లాభం కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాతో సహా కేంద్ర నాయకత్వాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. అసోం వనరులను పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. "దిల్లీలో కూర్చున్న ఆయన వ్యాపార భాగస్వాములు నరేంద్ర మోదీ, అమిత్ షా మిమ్మల్ని వారి వ్యక్తిగత ఏటీఎంలా మార్చేశారు. మీ భూమిని అంబానీ, అదానీ, బాబా రామ్‌దేవ్‌లకు అప్పగించారు. ఆయన ఈ భూమిని ఉచితంగా ఇవ్వరు. బదులుగా ఈ వ్యక్తులు ఆయనకు తమ మద్దతును అందిస్తున్నారు. ట్రంప్ ట్వీట్ పంపినప్పుడల్లా మోదీ వణికిపోతుంటారు." అని రాహుల్ గాంధీ అన్నారు

# రూ. 650 కోట్లకుపైగా విలువైన నగదు, మాదకద్రవ్యాలు, మద్యం సీజ్ : ఈసీ

### అత్యధికంగా బంగాల్‌లో 319 కోట్ల విలువైన నగదు, డ్రగ్స్, మద్యం, బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు ఈసీ వెల్లడి

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో రూ.650 కోట్లకుపైగా విలువైన నగదు, మాదకద్రవ్యాలు, మద్యం పట్టుబడినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. ఇందులో రూ.230 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.231.01 కోట్లు విలువైన కానుకలు ఉన్నాయని చెప్పింది. రూ.79.3 కోట్లు విలువైన 29.63 లక్షల లీటర్ల మద్యం, రూ.53.2 కోట్ల నగదు, రూ.58 కోట్లు విలువైన బంగారం, వెండి ఆభరణాలను సీజ్ చేశామని పేర్కొంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వీటన్నింటిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆదివారం ఈసీ వెల్లడించింది.

### ఏ రాష్ట్రంలో ఎంత?

బంగాల్‌లో రూ.319 కోట్లు, తమిళనాడులో రూ.170 కోట్లు, అసోంలో రూ.97 కోట్లు, కేరళలో రూ.58 కోట్లు, పుదుచ్చేరిలో రూ.7 కోట్లు విలువైన నగదు, మద్యం, కానుకలు, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ చెప్పింది. కోల్‌కతాలోని టోలీగంజ్ ఏరియాలో ఒక ఎస్‌యూవీ వాహనం నుంచి రూ.38 లక్షల నగదును సీజ్ చేశారు. ఒక ప్లైవుడ్ దుకాణం సమీపంలో నిలిపి ఉంచిన వాహనంలో ఈ నగదు లభ్యమైంది. దీన్ని ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. ఆ డబ్బు కోల్‌కతాలోని అలీపుర్ ఏరియాకు చెందిన ఒక వ్యాపారవేత్తది అని గుర్తించారు. అసోంలో రూ.4 కోట్ల నగదు, రూ.20 కోట్ల మద్యం, రూ.56 కోట్ల డ్రగ్స్, రూ.4 కోట్ల బంగారం, వెండి ఆభరణాలు, రూ.13 కోట్ల ఇతర వస్తువులను సీజ్ చేశారు.

### 5,173కుపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేందుకు 5,173కుపైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఈసీ మోహరించింది. సున్నితమైన ప్రదేశాల్లో వాహనాల తనిఖీ, అనుమానాస్పద కార్యకలాపాల పర్యవేక్షణ కోసం 5,200 మందితో నిఘా టీమ్‌లను ఏర్పాటు చేసింది. కేరళ, అసోం, పుదుచ్చేరిలలో ఈనెల 9న, తమిళనాడులో ఈనెల 23న ఓటింగ్ జరగనుంది. బంగాల్‌లో ఈనెల 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.




### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠిన ఆదేశాలు

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలు, వాటి 12 సరిహద్దు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులు, ముఖ్య ఎన్నికల అధికారులు (సీఈఓలు), పోలీస్ డైరెక్టర్ జనరల్స్ (డీజీపీలు), ఇతర ఉన్నతాధికారులతో ఈసీ పలు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. ఎన్నికలు హింసారహితంగా, బెదిరింపులు లేకుండా, ప్రలోభాలు లేకుండా జరిగేలా చూడాలని అమలు సంస్థలకు ఈ సమావేశాలలో స్పష్టమైన సూచనలను జారీ చేసింది. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడంలో పౌరులు, రాజకీయ పార్టీలు తమకు సహకారాన్ని అందించాలని ఈసీ పిలుపునిచ్చింది. పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు జుజ×అవ్ పోర్టల్‌లోని మాడ్యూల్ ద్వారా ఎన్నికల క్రమశిక్షణా నియమావళి ఉల్లంఘనలపై సమాచారాన్ని అందించాలని కోరింది. దర్యాప్తులు, తనిఖీల సమయంలో సాధారణ పౌరులు అనవసరమైన అసౌకర్యానికి, వేధింపులకు గురికాకుండా చూడాలని సంబంధిత దర్యాప్తు ఏజెన్సీలకు ఎన్నికల సంఘం సూచించింది. ఈ దిశగా ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార కమిటీలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేసింది.

# నేటి నుండి వీరభద్రేశ్వర జాతర మహోత్సవం ప్రారంభం





**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ శనివారం వరకు జరిగే సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవం నేటి నుంచి ప్రారంభం అయ్యింది.జాతర సందర్భంగా రంగు రంగులతో,విద్యుత్ కాంతులతో విరాజిల్లుతూ ఆలయం ముస్తాబైంది అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో చలువ పందిళ్లు,నీటి సౌకర్యం,భోజన సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ,ప్రత్యేక స్నానపు గదులు,పోలీస్ సహాయం,వైద్య సేవలు తదితర సకల సదుపాయాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),కార్యనిర్వహణాధికారి శివారుద్రప్ప తెలిపారు.

# మాదిగ ప్రజా ప్రతినిధులనుం సన్మానించిన కంబాలపల్లి భాస్కర్

మంచాల మండల కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాలను ఇబ్రహీంపట్నం మాదిగ జేఏసీ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మంచాల మండలంలో ఉన్న మాదిగ ప్రజాప్రతితులను, అడ్వకేట్లను మాజీ ప్రజా ప్రతినిధులులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచాల సర్పంచ్ మానస వినయ్, తాళ్ల గూడెం సర్పంచ్ జోగు శంకరయ్య, జాపాల సర్పంచ్ మంచాల రవి, అడ్వకేట్ ఇబ్రహీంపట్నం మంకు మురళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.చంద్రయ్య, వార్డ్ మెంబర్లు కొండగారి శ్రావణ్, పంది శేఖర్, ఎర్ర శ్రీనివాస్ పల్నాటి జంగయ్య, పల్నాటి వెంకటేష్, పల్లటి యాదయ్య, నోముల లింగం, కురుపక్క యాదయ్య, చిన్న, మంచాల బాబు, మాదిగ జేఏసీ వైస్ చైర్మన్ పళ్ళటి యాదయ్య, ఊరుపక్క యాదయ్య, కొంకణి విజయ్ కుమార్, ఊదరి నరసింహ, పళ్ళటీ సుధాకర్, కుమార్, సింగారం సుమన్, కొండిగారి ప్రసాద్, పల్నాటి జగన్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా బొడిగే సాయికృష్ణ ఎన్నిక



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో గౌడ యువజన సంఘానికి ఆదివారం ఎన్నికలునిర్వహించారు.అధ్యక్షులుగా బొడిగే సాయికృష్ణ ఎన్నికయ్యారు.ఈ మేరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సాయికృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ సంఘం బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి వేడుకలు

**విజేత,కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేసినటువంటి మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలిప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, మంథని ప్రియాంక మహేందర్ పంచాయతీ కార్యదర్శి గోల్లోని సంపత్ కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# నాడు అక్రమం.. నేడు సక్రమం ఎలా?

ఓసి ఎలా ఇచ్చారు?

గ్రామ కంఠం లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

అక్రమ నిర్మాణం అంటూ తూతూ మంత్రంగా కూల్చివేత

ప్రశ్నార్థకంగా మారిన జిహెచ్ఎంసి అధికారుల తీరు

అనుమతుల్లేవు అంతస్థులపై అంతస్థులు

చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు

**అమీన్‌పూర్: విజేత :** అనుమతులు లేని నిర్మాణం ఐదు అంతస్థులు పూర్తి చేసుకున్నా జిహెచ్ఎంసి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే అంతరార్థం ఏమై ఉంటుంది. అమీన్పూర్ బీరంగూడ గ్రామ కంఠంలో అనుమతులు లేకుండా? అప్రోచ్ రోడ్డు లేకుండా సెట్ బ్యాక్స్ లేకుండా ఐదు అంతస్తుల భవన నిర్మాణం వెలసింది, గ్రామ కంఠంలో నివసిస్తున్నటువంటి గ్రామస్తుల పిర్యాదు మేరకు గతంలో మున్సిపల్ అధికారులు నామ మాత్రంగా చర్యలు చేపట్టి మమ అనిపించుకున్నారు. జిహెచ్ఎంసి సర్కిల్ గా ఏర్పడిన తర్వాత నిర్మాణదారులకు అధికారులకు ఏం ఒప్పందం జరిగిందో తెలియదు అధికారులు ఒక్కసారిగా మౌనం వహించారు. సదరు నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అమీన్పూర్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందని దానికి అమీన్పూర్



జిహెచ్ఎంసి అధికారుల సహకారం ఎంతైనా ఉందని వినిపిస్తున్న



వాదనలకు ఇలాంటి వ్యవహారాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మించిన నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికుల వాదన.

# భూ బకాసురుల ఆటకట్టించిన టూ టౌన్ పోలీసులు!



నకిలీ పత్రాల ముఠా గుట్టురట్టు

చాకచక్యంగా పట్టుకున్న ఖాకీలు

**విజేత, కరీంనగర్ :** అమాయకుల ఆస్తులపై కన్నేసి, నకిలీ పత్రాలతో మాయాజాలం సృష్టిస్తున్న అంతర్రాష్ట్ర స్థాయి భూ కబ్జాదారుల ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన ఈ ముఠా ఆటకట్టించి, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**ఖాతర్నాక్ స్కెచ్.. ఇలా బురిడీ కొట్టిస్తారు!**

ఈ ముఠా సభ్యులు నగరంలో సామాన్య పనులు చేసుకుంటూనే, విలాసవంతమైన జీవితం కోసం నేరాల బాట పట్టారు. వీరి పనితీరు అత్యంత పకడ్బందీగా సాగుతుంది.టార్గెట్ గుర్తింపు చేసి నగరం చుట్టుపక్కల ఖాళీగా ఉన్న ప్లాట్లను ముందుగా గుర్తిస్తారు.డేటా చోరీతో యజమానుల వివరాలను సేకరించి, వారి పేరుతో తప్పుడు ధ్రువపత్రాలను సృష్టిస్తారు.

**లింక్ డాక్యుమెంట్ల మాయాజాలం చేసి**

ముందుగా ముఠాలోని ఒకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం, ఆపై మరొకరి పేరు మీదకు మార్చడం ద్వారా అసలు పత్రాలకు పోటీగా నకిలీ 'లింక్ డాక్యుమెంట్లను' పుట్టిస్తారు. అమాయకులకు విక్రయం చేయడానికి ఈ తప్పుడు పత్రాలను నిజమని నమ్మించి అమాయక కొనుగోలు దారులకు అంటగట్టి లక్షల రూపాయలు వసూలు చేస్తారు. పద్మనగర్ ఘటనతో వెలుగులోకి కరీంనగర్‌లోని పద్మనగర్ ఏరియాలో గల సర్వే నెంబర్ 212లో 242 చదరపు గజాల స్థలాన్ని ఈ ముఠా ఇదే పద్ధతిలో కబ్జా చేసింది. నకిలీ పత్రాలతో స్థలాన్ని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్న వ్యవహారంపై బాధితులు ఫిర్యాదు చేయడంతో టూ టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు.

**పోలీసుల సమర్థతపై ప్రశంసలు**

కేసును సవాలుగా తీసుకున్న టూ టౌన్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తమదైన శైలిలో దర్యాప్తు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. భూ యజమానుల హక్కులను కాపాడటంలో పోలీసులు చూపిన చొరవను నగర ప్రజలు కొనియాడుతున్నారు.

**పోలీస్ యంత్రాంగం హెచ్చరిక**

ఖరీదైన ప్లాట్లు కొనేముందు పత్రాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. భూ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి సంగారెడ్డిలో విగ్రహానికి పూలమాల వేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా ఆయన దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు.అలాగే యువత బాబు జగ్జీవన్ రాం ఆలోచనలు, విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడేలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు , మాజీ కౌన్సిలర్ విష్ణు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు .

# భక్తాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..

భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్‌లి



**విజేత మొగుళ్ళపల్లి :** శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు..భక్తాంజనేయ స్వామి అభయం ప్రజలందరిపై ఉండాలని మెట్టుపల్లి గ్రామ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ తన ఆరాధ్య దైవాలను వేడుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఆయన మెట్టుపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ సహిత శ్రీకృష్ణ పరమాత్మ ఉత్సవా కళ్యాణ విగ్రహాలకు చర ప్రతిష్ట అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలని..ఆ భక్తాంజనేయ స్వామి అభయంతో ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో, కుటుంబ సభ్యులతో ఎలాంటి కలహాలు లేకుండా కలిసిమెలిసి హాయిగా నిండు నూరేళ్లు బతకాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంద సుధాకర్, దేవాలయ కమిటీ గౌరవ సభ్యులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యారి సమ్మయ్య, వార్డు సభ్యులు దర్శనాల రవీందర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలి ఎమ్మెల్యే జీఎస్సార్..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ.డి.ఓ.సి లో డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి . ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త అని,జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్మించి బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని శ్రీమతి ఇందిర ,భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ , కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నాయకుడికే రక్షణ లేకపోతే ప్రజల పరిస్థితి ఏంటి....?

టిఆర్ఎస్ యువజన విభాగం నియోజక వర్గ అధ్యక్షులు జెర్కోని రాజు.

టిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని బిఆర్ఎస్వి, బీఆర్ఎస్వి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జెర్కోని రాజు మాట్లాడుతూ... రాష్ట్రంలో పోలీస్ శాఖ పూర్తిగా గాడితప్పిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడి కార్యాలయానికే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ఎలా భద్రత కల్పిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలపై దాడులు జరగడం అత్యంత ప్రమాదకర పరిణామమని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి తీవ్రంగా దిగజారిపోయిందని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. వెంటనే దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రంలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను ఎక్కడ వారిని అక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ త్రిలోక్, సోప్పరి కరుణాకర్, మంద కిరణ్, యాచారం సురేష్, ఉదయ్, నాని, యుగేందర్, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

విజేత
సోమవారం-06-ఏప్రిల్-2026

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి: సిపిఐ నాయకుడు చింతకింది కుమారస్వామి



**విజేత నల్లబెల్లి :** గ్రామాల్లో పరిశుభ్రత మొదలుకొని ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని సిపిఐ నాయకుడు చింతకింది కుమారస్వామి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీతాలతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, పని భారం అధికంగా ఉన్నప్పటికీ తగిన గుర్తింపు లభించడం లేదని వాపోయారు. విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ, ఈ నెల 22న నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్‌లో గ్రామపంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి తగిన కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓలతో కలిసి మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ఉన్నతాధికారులు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి కూడా తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ప్రజాసంఘాల నాయకులు బట్టు సాంబయ్య, పరికి కోర్నేల్, పులి రమేష్, కన్నం సాల్మన్ పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది మండల నాయకులు దండెం రాజ్‌కుమార్, శనిగరం చిరంజీవి, కామగాని దిలీప్, జున్ను సుదర్శన్, గాజు రవి, వెన్నెల సాంబయ్య, అంబి రాజు, గజ్జి స్వప్న, నల్లబెల్లి బాబు, శనిగరం సదయ్య, మొద్దు సాయికుమార్, భూక్య సాంబయ్య, వెన్నెల రాజు, కామెర రాంబాబు, భూసరి అప్పయ్య, గుండెబోయిన అయిలయ్య, కారం శ్రీకాంత్, అజ్మీరా చందర్, పాశం యశోద, శనిగరం రమేష్, ముత్యాల రమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైనిక్ స్కూల్ వార్షికోత్సవం



## చైర్మన్ భోగేశ్వర రావుకు గౌరవ డాక్టరేట్

**విజేత, (ప్రత్తిపాడు) తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** నియోజకవర్గం లోని పెంటపాడు మండలం అలంపురం టి.బి.ఆర్ ఎన్.డి.ఏ గ్రౌండ్‌లో టి.బి.ఆర్ సైనిక్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన "పరంపర 2026" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. టి.బి.ఆర్ గ్రూప్ చైర్మన్ శ్రీ టి. భోగేశ్వర రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ , ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ కె.జి. కృష్ణ, ఎన్.సి.సి ఏలూరు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అమిత్ పాండే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జనసేన నాయకులు తోట నాగేష్, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు, జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, తోట రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ పీస్ ఫౌండేషన్ (నేపాల్) ప్రతినిధులు డాక్టర్ అమిత్ కుమార్ దూబే మరియు ఎన్.ఎస్. మంకర్ చేతుల మీదుగా చైర్మన్ టి. భోగేశ్వర రావుకు ఆయన అందిస్తున్న సైనిక, సామాజిక సేవలకు గాను గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇదే వేదికపై భోగేశ్వర రావు రచించిన "వింగ్స్ బియాం డ్ ది స్కై -- ట్రాన్స్ఫర్మేషనల్ జర్నీస్ అఫ్ ఎయిర్ వారియర్స్" పుస్తకాన్ని



అతిథులు ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దేశభక్తిని, సైనికుల త్యాగాలను చాటిచెప్పే "ఆపరేషన్ సిందూర్", ఛత్రపతి సంభాజీ మహారాజ్ ధైర్యసాహసాలను ప్రతిబింబించే "చావా" ఆధ్యాత్మిక శక్తిని, ధర్మ విజయాన్ని చాటే "నరసింహ" నృత్య రూపకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతి ప్రదర్శనలో క్రమశిక్షణ, అంకితభావం



స్పష్టంగా కనిపించాయని అతిథులు ప్రశంసించారు. అనంతరం విద్యా, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, 20 ఏళ్ల ప్రయాణంలో విద్యార్థులను భావి భారత యోధులుగా తీర్చిదిద్దడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రామ్‌కు నివాళులు



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పెంటపాడు మండలంలోని కస్పా పెంటపాడు, ఉమామ హేశ్వరంల్లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని, ఆయన దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నాయకులు ఉండ్రాజవరపు రాజు, దొడ్డికర్ల చంద్రయ్య, రెడ్డి బర్ల జై బాబు, కొల్లి దానియేలు, మద్దుకూరి నాగేశ్వరరావు, మద్దుకూరి సత్యనారాయణ, కోలేట్ వెంకట్రావు, నతనీయులు, గండి పాముల చిన్నయ్య, సూరిబాబు రెడ్డి, శ్రీనివాసు, తాళ నాని దేవా, పిట్ల సెలవ రాజు, భాస్కర్ రావు, అశోక్, గొర్రెల శ్రీను, మాకరాజు సతీష్, కిరణ్ రెడ్డి, గోక వెంకటేశ్వరావు, గొబ్బిళ్ళ అజయ్, ములపర్తి అఖిల్, చల్లా కుమారస్వామి, కునుకు పుల్లయ్య పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన సమితి ఎన్నిక



**విజేత,తరిగొప్పుల :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నటువంటి హిందూ సమ్మేళనలలో భాగంగా మండల కేంద్రంలోనీ చెన్నకేశవ ఆలయంలో మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలోని ప్రజలు సమావేశమై హిందూ సమ్మేళనం కోసం కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి. అధ్యక్షులుగా మా శెట్టి. శ్రీనివాస్. ఉపాధ్యక్షులుగా తిరుమలేష్, వెంకటేష్, చందూలాల్, జూమ్ లాల్ ప్రధాన కార్యదర్శిగా ఆవుల శ్రీనివాస్, ఆవుల అంజయ్య, తాటి శ్రీనివాస్, నడిగోట్టు సతీష్, గాజుల యాదగిరి, ఏదునూరి కరుణాకర్, మహిళా కార్యదర్శిలుగా. అంజమ్మ, సుమలత,రమాదేవి. ప్రచార కార్యదర్శిలు రాము,హరీష్,రజనీకాంత్ సభ్యులుగా రాజు,కొమురయ్య,మహేష్,సంపత్, కోశాధికారులు.కొడ లక్ష్మీ నారాయణ,గోలి సతీష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ హిందూ సంస్కృతిని సంప్రదాయాలను గౌరవించడం. ఆచరించడం హిందూ సంప్రదాయాలను పాటించే విధంగా ఒక సమావేశ నిర్వహించుకుని హిందువుల ఐక్యతను చాటి చెప్పి సమాజాభివృద్ధికి హిందూ ధర్మ రక్షణకు ఐక్యంగా ఉండాలని సూచించారు. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు మాట్లాడుతూ యావత్ భారతదేశం సంఘటితంగా ఉండి దేశాపుర పురోభివృద్ధిలో పాల్పంచుకుంటుంది. అందులో భాగంగా మన ప్రదేశము లో ఉన్న ప్రజలందరూ కులాలకు అతీతంగా ఒక్కరం అనే ఐక్యత కలిగి ఉండాలని సూచించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి నివాళులు



**విజేత, కరీంనగర్ టౌన్ :** మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వి అంజన్ కుమార్ ఎస్సీ సెల్ చైర్మన్ కొరవి అరుణ్ కుమార్ మరియు మహమ్మద్ తాజుద్దీన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కరీంనగర్ పాల్గొన్నారు.

# దళితుల మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమనత్వం, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శం

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లక్ష్మీదేవిపేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్





**విజేత వెంకటాపూర్ (రామప్ప) :** ఆదివారం రోజున రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల సూచన మేరకు భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పని చేసిన ధీరుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తు. అంటరానితనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసి జన చైతన్యం తెచ్చిన సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా పని చేసి చట్ట సభల్లో తన సత్తా చూపిన ఆయన ఆఖరు క్షణం వరకూ దళిత జాతి సముద్ధరణ కోసమే తపించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తూ ఆయన స్ఫూర్తిని భావితరాలు ముందుకు తీసుకువెళ్లాని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క భిక్షపతి గారు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నక్క సాంబయ్య,గాజవేణి రమేష్ అల్లం తిరుపతి గాజర్ల చరణ్, వెంకటేష్ అఖిల్,ప్రవీణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలోబాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తగరం ఆదాం మాదిగ పొట్ట పెంజర వెంకటరత్నం, జానపద గాయకుడు పమ్మి రవి,మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి కుక్కల రాములు తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగినది.

# దళిత బహుజన రాజ్యాధికారం సాధించడమే బాబు జగ్జీవన్ రాంకు ఘన నివాళి



**విజేత నల్లబెల్లి :** దళిత బహుజనులు రాజకీయ అధికారంలోకి రావడమే మహానేత బాబు జగ్జీవన్ రాం ఆశయాలకు నిజమైన నివాళి అని దళిత బహుజన సామాజిక ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా చింతకింది కుమారస్వామి, బట్టు సాంబయ్య, పరికి కోర్నేలు, పులి రమేష్, పరికి రత్నం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత సామాజిక వర్గంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం ఎన్నో కష్టాలు ఎదుర్కొని బహుముఖ ప్రజ్ఞాశాలిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా ఎదిగి నలభై సంవత్సరాలకు పైగా ప్రజాప్రతినిధిగా సేవలందించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు నెరవేర్చాలంటే దళిత బహుజనులు రాజకీయంగా శక్తివంతంగా మారాలని తెలిపారు. అలాగే, శ్రేయో రాజ్యం కోసం కలలు కన్న జగ్జీవన్ రాం, కాంగ్రెస్‌లో ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ విధానాలను వ్యతిరేకిస్తూ బయటకు వచ్చి సాహసోపేత రాజకీయ నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో రాజకీయ విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో ఆయన ఆశయాలు మరింత ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల రవి, కడియం క్రాంతి కుమార్, కన్నం రవిచంద్రన్, కన్నం పవన్, నాగెల్లి ప్రకాష్, భూస కుమారస్వామి, మొలుగు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ధర్భగూడెంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరు



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ధర్భగూడెం గ్రామంలో ప్రముఖ జాతీయ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామంలోని నాయకులు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతను, మహానుభావుల పట్ల గౌరవాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి.

# ఘనంగా శివంపేటలో బాబు జగ్జీవన్ రాయ్ 119 వజయంతి!

## సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!



**విజేత,శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బాబు జగ్జీవన్ రాయ్ జయంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవ రూపశిల్పి, ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఏప్రిల్ 5 ఆదివారం నాడు శివ్వంపేట సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు, కామ్లయ్యగారి మల్లేశ్వరి నర్సింలు, రెడ్డిపల్లి స్వరూప అశోక్, షేర్ పల్లి నరేష్,కొడకంచి గణేష్ గౌడ్, మరియు దొడ్ల అశోక్ గొట్టుముక్కల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి చిరస్మరణీయమని తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) కొనియాడారు. ఆదివారం తాడేపల్లిగూడెం టీడీపీ కార్యాలయం వద్ద జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ?ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల ఉన్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువ లేనిదని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెంటపాడు మండలంలోని ఉమామహేశ్వరం, కే. పెంట పాడు, రాచర్ల, ప్రత్తిపాడు రూరల్ మండలం పట్టింపాలెం కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో కిలపర్తి వెంకట్రావు, పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, దాసరి అప్పన్న, పాతూరి రాంప్రసాద్ చౌదరి, గంధం సతీష్, సూర్పన వెంకట్రావు, శ్రీరాముల విజయలక్ష్మి, దాట్ల జగన్నాథరాజు, ఆలపాటి నాగేశ్వరరావు, ముప్పిడి రమేష్, చెప్పుల వాసు, మద్దుకూరి రామకృష్ణ, వల్లేపల్లి గోపాలకృష్ణ, పంతం శేఖర్, కొండ్రెడ్డి సురేష్, బుర్ల రాము, జాస్తి శేషారావు, కారంకి గంగయ్య, తాడేపల్లి శ్రీను, సుబ్బరాజు, శీలి వెంకటాచలం, చీకట్ల సంసోను, దలై తిరుమలరావు, అడ్డు రంజిత్, శ్రీరాముల నాగేశ్వరరావు, బాదంపూడి రామకృష్ణ ఉన్నారు.

# శాంతి, త్యాగానికి ప్రతీక ఈస్టర్



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ఈస్టర్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగానికి ప్రతీక అని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు. ఆయన పెంటపాడు మండలం కస్పా పెంటపాడులో ఈస్టర్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆనందంగా, ఐక్యతతో జీవించాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో దోడిగర్ల చంద్రయ్య, బేతాళ అనిల్ కుమార్, చీకటిమిల్లి రాజీవ్, దొడ్డిగార్ల బాలు, చీకటిమిల్లి సాల్మన్, బేతాళ సుమంత్గొర్రెల శ్రీను.. మాకరాజు సతీష్ కిరణ్ రెడ్డి...గోక వెంకటేశ్వరావు... గొబ్బిళ్ళ అజయ్.. ములపర్తి అఖిల్ చల్ల కుమార్ స్వామి గారు కునుకు పుల్లయ్య గారు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు





**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** మహానేత డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. నేటి తరానికి బాబు జగ్జీవన్ రామ్ ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నగర ప్రచార కార్యదర్శి షకీన, బీఆర్టీయూ జిల్లా నాయకులు ఎండి వై పాషా, బోజడ్ల రామ్మోహన్, ఆర్ఎంపుల వీరభద్రం, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎడెల్లి బిక్షం, కందాల వీరేందర్, మాదిరాజు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ వివి పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు తలుపునూరి దానయ్య గౌడ్, కూరాకుల సత్యం, బాశెట్టి ఫణి కృష్ణ ,తోరేటి లింగరాజు, పోలే పొంగు వెంకట్, ఉద్యమకారుడు హుస్సేన్, నారపోగు వెంకటేష్, పడిగల చిన్ని ,నిపిట్టల తిరుమల్, మేడే బోయిన నగేష్, ఎడ్లపల్లి నవీన్, భువనగిరి కోటి, భువనగిరి ఉపేందర్, రమేష్, వట్టికోట అప్పారావు, మిరియాల రమేష్, స్వామి సాజిద్, నాగరాజు , కోటి ,ఆనంగుల కోటేశ్వరరావు, మాలోజి సురేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతికి స్ఫూర్తి బాబూ జగ్జీవన్ రామ్

## ఎస్ జి పి ఏ టి ఘన నివాళులు.




**విజేత ఖమ్మం ప్రతినిధి :** బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ జాతికి స్ఫూర్తి అని ఎస్జీపిఏటి నేతలు పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) కార్యాలయం కృషిభవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సుధీర్ఘకాలం కేంద్రంలో వివిధ మంత్రిపదవులు అలంకరించిన బాబూజగ్జీవన్ రామ్ ఉపప్రధానిగాను దేశానికి సేవలు అందించారని, జగ్జీవన్ రామ్ కృషి కారణంగా సామాజిక జీవితంలో ఎంతో ప్రగతి సాధ్యపడిందని పుల్లయ్య, రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుడిచుట్టు రామనాథం, చాపలమడుగు సుధాకర్, ప్రసాదరావు, కృష్ణయ్య, నాగేశ్వరావు, వెంకటాచారి, కోట్యా తోపాటు సీనియర్ పెన్షనర్, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ డా. రంజిత్ రెడ్డి కి పరామర్శించిన బీఎస్ఆర్





**విజేత తాండూరు :** చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ మాజీ, ఎంపీ డా. రంజిత్ రెడ్డికి తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రంజిత్ రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాజీ, ఎంపీ రంజిత్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రావుఫ్, మసూద్ తదితరులు ఉన్నారు.ం

# బాబు జగ్జీవన్ రావు కు శశిధర్ రెడ్డి ఘన నివాళులు



**విజేత, పాపన్నపేట :** బాబు జగ్జీజివన్ రావు 119వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సెంట్రల్ ఆఫీస్ లో ఆయన చిత్రపటానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమ, బీసీ సభ్యులు కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక



ప్రజా సంద్రమైన ఖమ్మం వైయస్సార్ కాలనీ





**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క – నందిని దంపతుల కుమారుడు సూర్య విక్రమాదిత్య, సాక్షిల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం అశేష జనవాహిని మధ్య కనుల పండుగగా జరిగింది. నగరంలోని గ్రీన్ హిల్స్, వైయస్సార్ కాలనీ రోడ్ వేదికగా ఉదయం 10 గంటల నుండే ప్రారంభమైన ఈ శుభకార్యం సాయంత్రం వరకు అత్యంత వైభవంగా కొనసాగింది. తమ అభిమాన నాయకుడి కుటుంబ వేడుకను సొంత ఇంటి పండుగగా భావించిన కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలిరావడంతో ఖమ్మం నగరం జనసంద్రంగా మారింది. ఈ రిసెప్షన్ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, కలెక్టర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత స్థాయి అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరై నూతన వధూవరులను దీవించారు. వీరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక రాజకీయ నాయకులు, ప్రముఖులు మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు విచ్చేసి భట్టి విక్రమార్క కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకవైపు రాజకీయ గంభీరం, మరోవైపు అధికారుల సమక్షంతో వేదిక ప్రాంగణం కళకళలాడింది.

**లక్ష మందికి పైగా అతిథులు.. పకడ్బందీ ఏర్పాట్లు**

ముందుగా అంచనా వేసినట్లుగానే సుమారు లక్ష మందికి పైగా జనం ఈ వేడుకకు హాజరయ్యారు. ముఖ్యంగా మధిర నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుండి వచ్చిన అభిమానుల కోసం భారీ ఎత్తున భోజన వసతులు కల్పించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టగా, వేలాది వాహనాల పార్కింగ్ కోసం భారీ స్థలాలను కేటాయించారు. ఇంతటి భారీ జనసందోహం ఉన్నప్పటికీ, ఎక్కడా అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు, కార్యకర్తలు పర్యవేక్షించడం విశేషం.

**ప్రజల కోసమే ఖమ్మం వేదికగా..**

గత నెల మార్చి 5న హైదరాబాద్‌లో వివాహం జరిగినప్పటికీ, తనను రాజకీయంగా పెంచి పెద్ద చేసిన నియోజకవర్గ ప్రజల మరియు స్థానిక అభిమానుల ఆశీస్సుల కోసమే ఈ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించారు. "మా కుటుంబ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను దీవించి, విందును స్వీకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు" అని భట్టి విక్రమార్క – నందిని దంపతులు తెలిపారు. సామాన్య కార్యకర్త నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ ఒకే వేదికపై పాలుపంచుకున్న ఈ వేడుక, ఖమ్మం జిల్లాలో ఒక మరపురాని స్మృతిగా నిలిచిపోయింది.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విజేత ఖమ్మం ప్రతినిధి :** "బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోంది." అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. "కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రక్షణ శాఖ మంత్రిగా గానీ, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా. ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయన" అని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.సామాజిక మార్పు కోసం అవిరళ కృషి దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని భట్టి తెలిపారు."అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ.. తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారు. అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారు" అని ఆయన గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని భట్టి విక్రమార్క అన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు రామదాసు నాయక్, కోరం కనకయ్య, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

## 119వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు.





**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** భారతదేశంలో సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానేత, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో అట్టడుగు వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, అవకాశాల సమాన పంపిణీ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యదర్శి జయపాల్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, బుస చంద్రశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, టీఎన్జీవోస్ నాయకులు వీరన్న, శంకర్, ఈసీ మెంబర్ ఎన్.విజయ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి

## ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

**విజేత,పాపన్నపేట :** రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ అధ్యక్షులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాసినట్లు తెలిపారు. యూనివర్సిటీలలో ఖాళీలను భర్తీ చేయకుండా కేవలం అభివృద్ధి ప్రణాళిక అనే అంశాన్ని ముందుకు తీసుకురావడం చాలా శోచనీయమన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం అనేది అన్ని పార్టీల మేనిఫెస్టోలో చాలా ముఖ్యమైన ప్రణాళిక ఉంటాయని, కానీ ఆచరణలో వచ్చే సరికల్లా అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. తీరా బడ్జెట్ కేటాయింపుల్లో దాని యొక్క స్వరూపం బయటపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం యూనివర్సిటీలలో దాదాపుగా 72 శాతం ఖాళీలు ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయనిది ప్రగతి అనేది సాధ్యం కాదన్నారు. ఎన్ని నిధులు కేటాయిస్తున్నామని చెప్పినా ఫలితం ఏముందని ప్రశ్నించారు. జాతీయస్థాయిలోని ఉస్మానియా యూనివర్సిటీకి ప్రత్యేకత ఉందని, కావలసిన సిబ్బంది లేక వాటి యొక్క ర్యాంకింగ్ లు పడిపోతున్నాయన్నారు. కనీసం రెగ్యులర్ ప్రోగ్రెస్ లు కూడా నేను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. ప్రధానంగా విద్యకు బడ్జెట్లో 18 శాతం కేటాయించిన కూడా అది ఆచరణకు సాధ్యం కావడం లేదన్నారు. ముఖ్యంగా వెంటనే ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి ఖాళీలను వెంటనే భర్తీ చేసి, దాని ద్వారా ప్రణాళిక అభివృద్ధి అంశం మీద దృష్టి పెడితే బాగుంటుందని ప్రభుత్వాన్ని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు

# బాబు జగ్జీవన్ రామ్ చూయించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** బాబు జగజ్జీవన్ రామ్ వంటి గొప్ప వ్యక్తి సూచించిన మార్గంలో మనమందరం నడవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధులు, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని స్పీకర్ మాట్లాడుతూ... సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా సుదీర్ఘ కాలం దేశానికి సేవలు చేశారని ఆయన తెలిపారు. స్వాతంత్రోద్యమం సందర్భంగా క్విట్ ఇండియా, సత్యాగ్రహం తదితర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని జైలుకు వెళ్లారని, 1935లో అంటరానితనం పారదోలేందుకు, ప్రజలందరికి సమానత్వం కోసం "ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్"అనే సంస్థ ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ పాత్ర పోషించారని ఆయన అన్నారు.రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలిసి సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి చేశారని తద్వారా రాజ్యాంగ ఫలాలు దేశంలోని అట్టడుగు వర్గాలకు అందడంలో ఆయన భూమిక పోషించారని తెలిపారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా సేనలను నడిపించి బంగ్లాదేశ్ ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారని స్పీకర్ తెలిపారు. 1974 లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో "హరిత విప్లవం" తీసుకురావడంలో బాబు జగజ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర అని చెప్పారు .సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని ఆయన చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో ముఖ్యంగా వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం సభాపతి కొనియాడారు.బాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని వారి జయంతిని సమానత్వ దినోత్సవంగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుపుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలు, కులాల వారికి సమానంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణి ఇవన్ని కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయి. అదేవిధంగా బిసి లకు 42 శాతం వరకు రిజర్వేషన్ల పెంపు నిర్ణయం, దేశంలోనే మొదటగా ఎస్సీ ల వర్గీకరణ కూడా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని ఆయన తెలిపారు.పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం, మద్యాహ్నం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. పదేళ్ళ తరువాత బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆశ్రయం పొందే ప్రభుత్వ హాస్టల్ లలో కాస్మోటిక్ చార్జీలను 200 శాతం, డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ , జ్ఞానాన్ని పెంపొందించేందుకు వీలుగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యమని దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాల్లో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉండి హరిత విప్లవ ఉద్యమం, ఇండియా పాకిస్థాన్ యుద్ధ సమయం ప్రధాన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... ప్రజలందరికీ సమాన అవకాశాలు కలగాలని ఎంతో మంది మహనీయులు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొనమే కాకుండా ప్రత్యక్షంగా ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహా వ్యక్తిగా ఆమె కొనియాడారు. పోలీస్ శాఖ పరంగా నిస్వార్ధంగా ప్రజలందరికీ సేవలు చేస్తామని ఆమె అన్నారు. ముందుగా బిజేఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎస్సీడి డబ్ల్యూఓ జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రామచంద్రయ్య, పుష్పా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి



**విజేత. రామాయంపేట** : మెదక్ జిల్లా రామాయంపేటమండల పరిధిలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామపంచాయతీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. గ్రామ పాలకమండలి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సమాజంలోని అస్పృశ్యతను రూపుమాపేందుకు కృషి చేసిన ఆయనను ఈ సమాజం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ అనురాధ నరేష్, వార్డ్ మెంబర్లు పుర్ర స్వామి, కొమ్మగల్లా అక్షిత, కవిత చిరంజీవి, కీసర నాగరాణి రాజ గౌడ్, కారోబార్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి...

చిలివేరు లింగం



**విజేత,తరిగొప్పుల** : మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తరిగొప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం డిమాండ్ చేశారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు అందరూ మక్కలు కోసి మక్కల విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులు ధర విషయంలో బాగా నష్టపోతున్నారనీ అన్నారు.కావున మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా రైతు భరోసా విషయంలో రైతు భరోసా ఇస్తానని ప్రభుత్వం ప్రకటించడంలో రైతులందరూ సంతోషం వ్యక్తం చేశారు,కానీ ప్రభుత్వం విధించిన ఒక ఎకరం వరకు రైతు భరోసా ప్రటించడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా విడుదల వారిగా కాకుండా ఐదు ఎకరాలకు రైతు భరోసా వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహేశ్వరంలో భారత మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు

సర్పంచి మునగపాటి నవీన్





**విజేత, మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్రంలో సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో భరత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు స్వతంత్ర సమరయోధుడు గా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన మాజీ ఉప్ప ప్రధాని బిడాక్టర్ జగ్జీవన్ రావు,జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధునికి ఇదే మా నమస్సుమాంజలు మహేశ్వరం ప్రజలు అందరు కలిసి జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్,వార్డ్ మెంబర్లు దేవస్థాన చైర్మన్ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు పిఏసిఎస్ డైరెక్టర్లు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆగమయ్య బిఆర్ఎస్ కాంగ్రెస్ బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు అందరు కలిసి పాల్గొనరు.

## కాంగ్రెస్ గుండాల నీతిమాలిన చర్యలు ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ

కాయం శేఖర్



**విజేత,,పినపాక** : బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు క్యాంప్ కార్యాలయంపై దాడి చేసి అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేయడమే కాకుండా గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని విమర్శించారు. ఈ ఘటన సీఎం ఆదేశాల మేరకే జరిగిందని ఆరోపించిన ఆయన, అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల క్యాంప్ కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆయన అన్నారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రతిపక్షాలను అణగదొక్కుతూ, మరోవైపు గూండాలతో దాడులు చేయించడం ప్రజాపాలన కాదన్నారు. “ఇందిరమ్మ రాజ్యం” పేరుతో గూండారాజ్యం అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అణచివేతలకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఝాన్సీ లింగాపూర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

సర్పంచ్ మానెగల రామ కిష్టయ్య



**విజేత. రామయంపేట** : మెదక్ జిల్లా రామాయంపేట మండలం జాన్సీ లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మానెగల రామకృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటు కోసం ఎంపీకి వినతిపత్రం

మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా





**విజేత. రామయంపేట** : మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం నియోజవర్గం ఏర్పాటు కోసం స్థానిక నాయకులు మరో అడుగు వేశారు రామాయంపేట మున్సిపాలిటీ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎంపీ రఘునందన్ రావు ను కలిసి వినతిపత్రం సమర్పించారు సీనియర్ నాయకులు చూసినట్టు గౌరవ ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మర్యాదపూర్వంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది ఎందుకు ఎంపీ తనవంతు ప్రయత్నంశక్తి వహించిన లేకుండా కృషి చేస్తానని కచ్చితంగా నియోజవర్గం ఏర్పాటు జరిగే అవకాశాలు ముగ్గు ఉన్నాయని అన్నారు ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోచమ్మ గణేష్ ఆయన వార్డు కౌన్సిలర్ రవి, బైరం సప్న దేవుని రంజిత్ డాకి షామి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి మెదక్ టిసిసి ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి దేవి యాదగిరి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత మహేశ్వరం** : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణం, సామాజిక సమానత్వం, ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా వారు యువతకు ఆయన జీవితం ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. విద్య, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళితుల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని కొనియాడారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి మహనీయుల జయంతులు సామాజిక చైతన్యానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బక్కని రవి, నడికూడ అర్జున్, దాసప్పగారి కిరణ్, స్వామి, శంకర్ తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## పాత్రికేయ కుటుంబానికి బియ్యం, ఆర్థిక సాయం అందజేత



**విజేత చొప్పదండి** : చొప్పదండి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, వార్త విలేఖరి సంబొజి శేఖర్ రెండు రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించారు. కాగా ఇటి విషయం తెలుసుకున్న మండలంలోని కాట్నపల్లి గ్రామ వార్డ్ మెంబర్ కట్టెకోల తార లక్ష్మణ్ 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తారా లక్ష్మణ్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శేఖర్ పాత్రికేయునిగా ప్రైవేట్ టీచరుగాఎన్నో సామాజిక కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషించారని, అలాంటి వ్యక్తి చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. శేఖర్ మరణ వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హుటా హుటిన వచ్చి తన ప్రగడ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం అందజేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ఆర్థిక సహాయాన్ని అందజేసిన వివిధ రాజకీయ నాయకులకు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కు,కౌన్సిలర్లకు,మాజీ కౌన్సిలర్లకు, వివిధ హోదాలో ఉన్న చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు, కృతజ్ఞతలు తెలియజేసారు శేఖర్ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని, శేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు సంబోజి సునీల్,పాత్రికేయులు కందుల స్కైలాబ్ గౌడ్,భక్తు కుమార్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంభోజి రాజేష తదితరులు పాల్గొన్నారు

## సాయంకాలం గోదావరి తీరం!



**విజేత మామడ:** సాయంకాలం గోదావరి తీరం ప్రశాంతతకు, అద్భుతమైన ప్రకృతి సౌందర్యానికి నిలయం. ముఖ్యంగా సూర్యాస్తమయం, గోదావరి తీర వాతావరణం మనసుకు ఎంతో హాయినిస్తాయి. నదీ ఒడ్డున కూర్చుని చల్లని గాలిని ఆస్వాదించడం ఒక మధురానుభూతి.మండలంలోని పొన్కల్ గ్రామ గోదావరినది ప్రాంతం లో నిర్మించి ఇటీవల ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించిన సదర్మాట్ బ్యారేజ్ డ్యాం ఎగువన గంగపుత్రుల చేపలవేట మరియు ఆదివారం సెలవు రోజు కావడంతో జనాలు నదీ తీరాన జలకాలాడుతూ, డ్యాం పైన సెల్ఫీలు దిగుతూ ఆహ్లాదంగా గడుపుతూ సేదదీరుతున్నారు. నదీతీరం వద్ద నూతనంగా నిర్మిస్తున్న నాగదేవత,హనుమాన్ దేవాలయాల నిర్మాణం పూర్తి అయితే భక్తుల సందర్శకుల తాకిడి పెరుగుతుంది.ప్రతీ రోజు డ్యాం పై నుండి ప్రక్క జిల్లా గ్రామాలకు వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రభుత్వం గుర్తించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిత్రునికి చేయూత




**విజేత గజ్వేల్** : సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్ఎస్సి 2006 బ్యాచ్ మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య మిత్రుడు మత్ పల్లి గ్రామానికి చెందిన స్వామి కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యంతో బాధపడుతు మంచానికి పరిమితం కావడంతో తోటి మిత్రులు ఈ విషయాన్ని తెలుసుకొని ఆదివారం రోజు 25000 నగదు నీత్యవసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు రీప్పల స్వామి మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు ఈ విషయం తెలుసుకొని ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గతంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఇంక మరెన్నో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు.మిత్రులు స్వామికి మనోధైర్యాశీ కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. మిత్రుడు తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరారు.స్వామి మాట్లాడుతూ ఆరోగ్యం బాగాలేక మంచానికే పరిమితమై ఉండి నా యొక్క చిన్ననాటి మిత్రుల సహకారం కోరగానే నాకు వెంటనే ఆర్థిక సహాయం చేసిన నా చిన్ననాటి మిత్రులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,రీప్పల స్వామి చినరాజు గారి కిషన్, బుపాలు, నాగరాజు, ప్రభాకర్,రాజు,కోలా వెంకటేష్,ఎండీ.హమీద్ ప్రభాకర్ బోనాల స్వామి మహేందర్ మహిపాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ డీసీసీ కార్యదర్శి గా ఏలూరి రమేష్ రెడ్డి.. నాయకులు కార్యకర్తల సన్మానం



**విజేత మామడ:** నిర్మల్ డిసిసి సెక్రెటరీగా నియమింపబడిన ఏలూరి రమేష్ రెడ్డి కొరిటికల్ గ్రామంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కార్యకర్తలు అందరిని కలుపుకొని పోతానని అన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల లింగారెడ్డి,మాజీ ఎంపిటిసి రాజేశ్వర్,నాయకులు,వార్డు సభ్యులు,మాజీ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాలలో బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు






**విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా లోనీ వ్యవసాయ కళాశాల లో శ్రీ బాబు జగ్జీవాన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను సిబ్బంది మరియు విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. వై. ప్రవీణ్ కుమార్ బాబు జాగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన ఆ రోజు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, బాబు జగజీవన్ రామ్ జీవిత విశేషాలను వివరించారు.ముఖ్యంగా, బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దారితీసిన 1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో ఆయన భారతదేశ రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. అలాగే, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పర్యాయాల పదవీకాలంలో భారతదేశంలో హరిత విప్లవానికి తోడ్పడి, వ్యవసాయాన్ని ఆధునీకరించడం లో ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. భారతదేశంలో అత్యధిక కాలం సుమారు 50 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా సేవలందించిన ఘనత కూడా ఆయనదేనని తెలిపారు.ఈ సందర్భంగా డా. వై. ప్రవీణ్ కుమార్ తన ప్రసంగంలో, బాబు జగజీవన్ రామ్ జయంతిని సమత దివస్ గా జరుపుకుంటారని, సమానత్వ సాధన కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంస్థ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే, ఆయన ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగా సేవలందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డా. కాస్బే సుధాంశు సుధాకర్, డా. యం. సునీల్ కుమార్, డా. డి కుమారస్వామి, సంధ్య శ్రీ , బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ క్యాంపు ఆఫీస్‌పై దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

### బి ఆర్ ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు

### పగడాల సతీష్ రెడ్డి

**విజేత, పినపాక :** బి ఆర్ ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసి అద్దాలు, ఫర్నిచర్ను ధ్వంసం చేయడంతో పాటు గోడలపై బలవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని బి ఆర్ ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తూ ముమ్మాటికి ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడని, పట్టపగలు అధికారమదంతో విర్రవీగుతూ సోయి మరిచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తుందన్నారు. ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై, ప్రజా సంఘాలపై, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ సైన్యంలా మారిపోయారని, వాళ్లు చేసే దాడులను ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. ఒకవైపు హేట్ స్పీచ్ బిల్ పేరుతో ప్రజల ప్రతిపక్షాలు, నోరు మూయిస్తూ మరోవైపు కాంగ్రెస్ గుండాలతో దాడులు చేయించడం ప్రజాపాలన ఎలా అవుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండారాజ్యం అమలు చేస్తున్నారన్నారు. సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేశారని అన్నారు. మీ అణిచివేతలకు, నిర్బం ధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదు అన్నారు ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గుండాలను గుర్తించి వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని కాట్రియాల గ్రామపంచాయతీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్రవంతి రాజేంద్ర గుప్తా.మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. గ్రామ పాలకమండలి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమేనని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సమాజంలోని అస్పృశ్యతను రూపుమాపేందుకు కృషి చేసిన ఆయనను ఈ సమాజం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబునాయక్, వార్డు సభ్యులు సీఈవో కమ్మరి శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, ఆశ వర్కర్,గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నీ కలిసి వినతి పత్రమును సమర్పించిన మోర్ఘండి గ్రామస్తులు



**విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని మోర్ఘండి గ్రామానికి చెందిన ప్రజలు బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి తన సొంత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఎమ్మెల్యే తో గ్రామంలో ఉన్న ప్రధాన సమస్య అయినా, గ్రామ సమీపంలోని వాగు పైన బ్రిడ్జి, అదేవిధంగా మోర్ఘండి నందిగామ, మీదుగా ఆదిలాబాద్ వెళ్లే ఆడెల్లి నుండి, ఆదిలాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, యొక్క నిర్మాణం గురించి చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, అటవీ శాఖ రెండవ దశ అనుమతులు వచ్చాయని త్వరలోనే టెండర్ పిలుస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్ కానిందే,జగదీశ్వర్ కానిందే,ఆనందరావు భౌరే,పెరుగు రాజు,సర్పే పవన్,నక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కు త్వరగా పూర్తి చేయాలి

### అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### పీసీసీఫ్ రత్నాకర్, సీఫ్ అపర్ణ, డీఎఫ్వో జోజి





**విజేత.రామయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట శివారులోని నగర యోజన పార్కు ఆదివారం పీసీసీఫ్ రత్నాకర్, సీఫ్ అపర్ణ, డీఎఫ్వో జోజి సందర్శించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా సుమారు రూ.2 కోట్లతో నిర్మాణం చేపడుతున్న అభివృద్ధి పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్, డిఆర్ఓ శ్రీనివాస్ నాయక్ , గీత అగర్వాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి

### నివాళులర్పించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**విజేత, సత్తుపల్లి :** బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి పట్టణంలోని మహానేత విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ దేశంలోనే గొప్ప మేధావుల్లో ఒకరని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు వెన్నుదన్నుగా నిలిచి, ఆయన భావజాలాన్ని పార్లమెంట్‌లో బలంగా వినిపించిన మహానేతగా జగజ్జీవన్ రామ్ సేవలను గుర్తుచేశారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల భద్రత కోసం ఈఎస్ఐ పథకాన్ని ప్రవేశపెట్టిన దూరదృష్టి గల నాయకుడని, అలాగే దేశ ఆహార భద్రత దృష్ట్యా ఎఫ్‌సీఐ గోదాముల అవసరాన్ని ముందుగానే గుర్తించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. రాజకీయ జీవితంలో దాదాపు 50 ఏళ్ల పాటు ఓటమి ఎరుగని నాయకుడిగా అరుదైన రికార్డు నెలకొల్పిన మహానేతగా ఆయనను పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో తిప్పని అరుణాదేవి- కృష్ణమూర్తి గౌడ్ కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు ఈశ్వర్ గౌడ్- వర్ణిక లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గణపురం బి ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు హఫీజ్, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, ఎండి వాజిత్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దానప్ప గారి ఆగమయ్య



**విజేత మహేశ్వరం :** మహేశ్వరంమండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దానప్ప గారి ఆగమయ్య, ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణం, సామాజిక సమానత్వం, ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా వారు యువతకు ఆయన జీవితం ఒక ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. విద్య, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళితుల హక్కుల సాధనలో ఆయన పాత్ర అపారమని కొనియాడారు. ప్రభుత్వాలు ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి మహనీయుల జయంతులు సామాజిక చైతన్యానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, సిహెచ్ యాదయ్య, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వాసులు బంగారు గల లాజర్ దానప్ప గారి నరసింహ, సంజీవ, మాజీ సర్పంచ్ ఆనందం, మహేందర్, సుభాష్, భూషణ్, రవి, చంద్రశేఖర్, దేవేందర్,తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## రామసముద్రం మండలకేంద్రంలో బిజెపి పండిట్ దీనదయాళ్ ప్రశిక్షణ మహాబియాన్



**విజేత రామసముద్రం :** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో ఆదివారం పండిట్ దీనదయాళ్ మహా బియన్ మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో అమరావతిప్రయివేట్ కాలేజి భవనంలో కార్యక్రమం మండలబిజెపి అధ్యక్షులు ఇంజం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం ఉదయం బిజెపి నాయకులు, కార్యకర్తలు జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండలస్థాయి మండలంలోని గ్రామాల బూతులు నుండి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తులు మాట్లాడుతూ సైదాంతిక భూమికతను క్లుప్తంగా వివరించారు.కార్యాచరణ, బూత్ మేనేజ్ మెంట్ పలు విషయాలు చర్చించడం జరిగింది. కాలంసాన్ని మరియు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ క సమావేశంలో పాల్గొన్నా ఒబీసీ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండిఆనంద్, పులినరేంద్ర అధ్యక్షులు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శివ జ్యోతి, బండి ఆనంద పులి నరేంద్ర, మధుసూదన్ నరసింహులు, నానబాలకుమార్, బిజెపి కృష్ణమూర్తి,చంద్రారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, చలపతి నవీన్,సుబ్రహ్మణ్యం, సుకుమార్, రెడ్డెప్ప, శేఖర్, వీరకుమార్, జనార్ధన బిజెపి కార్యకర్తలు హాజరయ్యారు.

## తాటియాకులగూడెంలో బేతేస్తా ప్రార్థన మందిరంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహణ

### దైవజనురాలు మరియు నక్షత్రం ఆధ్వర్యంలో



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలోని బెతెస్త ప్రార్థన మందిరంలో ఈస్టర్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ప్రజలు మూడు రోజులు ఉపవాసం వుంది భక్తిశ్రద్ధలతో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు, స్తోత్ర గీతాలతో ఆరాధన కార్యక్రమాలు జరిపి యేసు క్రీస్తు పునరుత్థానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దైవజనురాలు మరియానక్షత్రం విశ్వాసులకు ఈస్టర్ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యేసు క్రీస్తు మానవాళి పాపాల విమోచన కోసం సిలువ వేయబడి, మూడవ రోజు మృతులలోనుండి లేచినదే ఈస్టర్ అని తెలిపారు. ప్రేమ, శాంతి, క్షమ వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సందేశమిచ్చారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం పరస్పరం ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రార్థన అనంతరం భోజనాల కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందంగా కొనసాగి గ్రామంలో ఐక్యతను మరింత బలపరిచాయి.

## ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఘననివాళులు



**విజేతరామసముద్రం :** రామసముద్రం మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ చరవాణి ద్వారా ఆయన జగ్జీవన్ గురించి వివరాలు అడగ్గా ఆయన మాట్లాడుతూ. భారతదేశ స్వాతంత్ర సమరయోధుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి పాత్ర అమోఘమైనదని, గాంధీ తలపెట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలోను, చెప్పండి శాసనోల్లంఘన ఉద్యమంలోనూ బ్రిటిష్ వారితో పెద్ద ఎత్తున పోరాడి ఆనాడే జైలుకెళ్ళిన చరిత్ర ఉందని, కలకత్తాలో చదువుతూ ఉండగా ఉద్యమంలో, 35 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భారతదేశ నాయకులు జగజ్జీవన్ రామ్ పోరాటం గురించి చర్చించుకునేలా చేసాడని వీరు కొనియాడారు34 సంవత్సరాలు కేంద్రమంత్రిగా 50 సంవత్సరాలు పార్లమెంటు సభ్యునిగా ప్రపంచ రికార్డు సాధించాడని, భారతదేశంలో కేంద్ర మంత్రి గా వివిధ శాఖల్లో పని చేసినప్పుడు, ప్రజా సంక్షేమ సంస్కరణలు తెచ్చి, రేషన్ షాప్ వ్యవస్థను, ఆహార గిడ్డంగులను, విత్తనాల నిలువుదల గిడ్డంగులను హరిత విప్లవం ద్వారా సాధించిన యోధుడని వీరు తెలియజేశారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ తోను, రాజ్యాంగ సభలో అంబేద్కర్ తోను కలిసి పోరాటం చేసిన ఏకైక నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ని, భారతదేశ పోరాటంలో అంబేద్కర్ రైటర్ అయితే జగ్జీవన్ రావ్ ఫైటర్ గా వ్యవహరించాడని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో గ్రేస్ మందిర్ లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

### పాస్టర్ ఎజ్రాశాస్త్రి





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని 'గ్రేస్ మందిర్' లో ఈస్టర్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మందిర వ్యవస్థాపక దైవజనులు పాస్టర్ ఎజ్రాశాస్త్రి, సిస్టర్ నిర్మలశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలలో వందలాది మంది భక్తులు పాల్గొని, పునరుత్థానుడైన యేసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎజ్రాశాస్త్రి భక్తులకు దేవుని వాక్య సందేశాన్ని అందిస్తూ... లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప పరిహారార్థం సిలువపై తన ప్రాణాన్ని త్యాగం చేసి ?మరణాన్ని గెలిచిన మహోన్నతుడు అని మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజే ఈ 'ఈస్టర్' అని తెలిపారు.'యేసు పునరుత్థానం అనేది క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభం. ఆయన మరణాన్ని గెలిచి తిరిగి లేవడం ద్వారా సమస్త మానవాళికి నిత్యజీవాన్ని, రక్షణను అనుగ్రహించారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, దేవుడు మానవులపై చూపిన అపరిమితమైన ప్రేమకు నిదర్శనం." అని ఆయన పేర్కొన్నారు.?గత 40 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు చేసిన భక్తుల కొరకు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం యేసుక్రీస్తు చరిత్రను, ఆయన చేసిన అద్భుతాలను, చూపిన క్షమాగుణాన్ని భక్తులకు వివరించారు.అనంతరం సిస్టర్ నిర్మలశాస్త్రి దేవుని మహిమపరిచే ఆధ్యాత్మిక గీతాలను ఆలపించి, ఆరాధనలో సంఘాన్ని నడిపించారు. ఆమె పాడిన పాటలు భక్తులలో ఎంతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. భక్తులందరూ ఏకమనస్సుతో దేవుణ్ణి స్తుతించారు.ఈ వేడుకల్లో భాగంగా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, ఆశీర్వాద కార్యక్రమాలు, వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లు చెయ్యడం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, దానియేలు,నాగరాజు, బుజ్జి, వెంకట్రావు, అశోక్, గంగాధర్, తిరుపతిరావు లతో పాటు సంఘ పెద్దలు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వందలాది మంది విశ్వాసులు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి నివాళులు



**విజేత: పెబ్బేర్ :** మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుజగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ రాష్ట్ర దండోరా జనరల్ సెక్రెటరీ భగవంతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్.మరియు కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపల్ కౌన్సిలర్లు తాడికొండ కృష్ణ శివ సాయి దాసరి జమలమ్మ మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి గంధం రంజిత్ గంధం రాజశేఖర్, మంగరాయి మన్యం, పర్మిట్ సికిల్ భాగ్యలక్ష్మి శివపార్టీ సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు







**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ ఆవరణలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన ఓ మేధావిగానే కాకుండా మంచి వక్తగా, మానవతా దృక్పథం కలిగిన నాయకుడిగా ప్రజాదరణ పొందారని అన్నారు. బీహార్ రాష్ట్రం పాట్నాలోని పది ఎకరాల విస్తీర్ణంతో కూడిన గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం సభకు ఆదరణ దక్కకుండా చేసేందుకు ఆనాడు ఆయన రాజకీయ ప్రత్యర్థులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయడం బాబు జగ్జీవన్ రాం కు ఉన్న ఆదరణకు నిదర్శనం అని అన్నారు. ఇలాంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పర్చుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల జీవిత విశేషాల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రాజ్ గంగారాం, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవలే మృతి చెందిన ప్రముఖ దళిత నేత సిద్ధిరాములును ఈ కార్యక్రమం సందర్భంగా స్మరిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

# మెదక్ కేంద్రంలో రేషన్ దుకాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు







**అక్రమాలపై కఠిన హెచ్చరిక**

**బియ్యం పంపిణీ, స్టాక్ రిజిస్టర్లు, ఈ-పాస్ యంత్రాలపై సమగ్ర పరిశీలన**

**లబ్ధిదారులకు పూర్తి న్యాయం చేయాలని ఆదేశాలు**

**విజేత మెదక్ :** మెదక్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర రేషన్ సరుకులు సమయానికి, సరైన పరిమాణంలో అందుతున్నాయా అనే అంశంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆకస్మికంగా మెదక్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు రేషన్ దుకాణాలను సందర్శించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ స్వయంగా షాపులకు వెళ్లి పరిస్థితులను పరిశీలించడం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా రేషన్ షాపుల్లో బియ్యం సంచులు, చక్కెర నిల్వలు, కిరోసిన్, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పరిమాణంలో ఉన్నాయా లేదా అన్నదాన్ని ఖచ్చితంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేసే విధానం, రోజువారీ రికార్డులు, స్టాక్ ఎంట్రీలు అన్నింటినీ వివరంగా పరిశీలించారు. కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, లావాదేవీల రికార్డులను జాగ్రత్తగా పరిశీలిస్తూ, రేషన్ షాప్ డీలర్లను ప్రశ్నించారు. ఈ-పాస్ యంత్రాల ద్వారా సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా లేదా అన్నదాన్ని కూడా పరిశీలించారు. బయోమెట్రిక్ సిస్టమ్ సరిగా పనిచేస్తుందా, లబ్ధిదారుల వేలిముద్రల ద్వారా సరుకులు అందుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. కొన్ని రేషన్ దుకాణాల్లో రికార్డుల్లో తేడాలు గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు రావలసిన సరుకులు పూర్తిగా అందకపోతే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తక్షణమే రికార్డులను సరిచేసి పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ కార్డుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో సరుకులు ఆలస్యంగా అందుతున్నాయన్న ఫిర్యాదులు రావడంతో, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు పేద ప్రజలకు ఎంతో కీలకమని, వాటి పంపిణీలో ఎలాంటి అవినీతి లేదా నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి లబ్ధిదారునికి హక్కుగా ఉన్న సరుకులు పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా, రేషన్ దుకాణాల వద్ద ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శించాలి, పని వేళలు ఖచ్చితంగా పాటించాలి, ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో సరఫరా శాఖ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలపై ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత, మాసాయిపేట :** మానవతావాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమతావాది డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా లక్ష్యంతో ముందుకుపోవాలని అదనపు కలెక్టర్. నగేష్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల కమిటి అద్యక్షులు సంజీవ్ డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అదనపు కలెక్టర్ బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి మహనీయుల విగ్రహానికి పూలమాలలు, సమర్పించి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులర్పించారు. బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో పండుగ వాతావరణం కల్పించారు. ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లతో విద్యలో రాణించాలని, విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అన్నారు. సమతా దివాన్ గా పిలుచుకుంటున్న బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్ఫూర్తి నింపాలని ఆకాక్షించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు స్వయంగా బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్రను తమ కవితల ద్వారా తెలియజేశారు. బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటులో స్థానిక మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తో సంప్రదించి తద్వారా చర్యలు చేపడతామన్నారు.ఎస్సీ సామాజిక వర్గ మండల స్థాయి నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి అంతకు ముందు కుల సంఘం నాయకులు బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ ,ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పదవీ విరమణ ఘన సన్మాన సభ



**విజేత పోలవరం :** పోలవరం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు ఇన్చార్జి తెల్లం.బాలరాజు ఆధ్వర్యంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (గ్రా=జూ)కు చెందిన సర్పంచుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తమ పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సర్పంచులకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర నాయకులు జట్టి గురునాథరావు ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంతెన సోమరాజు, కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు,మండల పార్టీ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి గంగరాజు, టౌన్ ప్రెసిడెంట్ నూకాల రాము, పోలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏలేటి చంద్రం, ఏలూరు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెడిపి రవి, మండల అధ్యక్షుడు దూలపల్లి కాంతారావు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు చిక్కాల దుర్గాప్రసాద్, గంటా రమేష్, రాంబాబు,జై బాబు,మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు సర్పంచులు చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పంచాయతీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాల్లో వారు చూపిన కృషి ప్రజల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. పదవి విరమణ చేసిన సర్పంచులు మాట్లాడుతూ, తమకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకత్వానికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం తమకు గౌరవంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగుతామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి వారి ఊరేగింపు ఈ పుష్ప పల్లకి వేడుకల్లో పాల్గొన్నా రాష్ట్ర టిడిపి తెలుగు యువత శ్రీరామ్ చినబాబు



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం కమ్మవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి ఉరుగింపు శనివారం రాత్రి కన్నుల పండువగా జరిగింది.స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఊరేగింపు చేసారు .చుట్టూ ప్రక్కల గ్రామాల నుండీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.రాష్ట్ర టిడిపి తెలుగు యువత అద్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఈ వేడుకలలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాజీ సర్పంచ్ చలపతి నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటరమ నాయుడు,కే రెడ్డప్ప,నవీన్ కుమార్, తెలుగు యువత నాయకులు శ్రీనాథ్, అశోక్, రాజు,బీజేపీ శ్రీకాంత్,భాను ప్రకాష్ పాల్గొన్నారు...

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలోస్వాతంత్ర సమరయోధులు గా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతో అఖండ భారతానికి విశేష సేవలు అందించిన గొప్ప యోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధానిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నమస్సుమాంజలి తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలువేరు శంకర్ ,ఆలూరు రవి మండల యువత పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేత.!

## బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగాం రాకేష్!!





**విజేత, శివంపేట :** కుత్బుల్లాపూర్ 132 వ డివిజన్ సర్కిల్లో ఎం సి డబ్ల్యూ సొసైటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగాం రాకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎం సి డబ్ల్యూ కమిటీ సభ్యుల కోరిక మేరకు అన్నదాన కార్యక్రమానికి పదకొండు వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్లో మంచి పేరు ప్రతిష్ట ఉంది అని మీరు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని అన్నారు. బీసీలో మంచి నాయకుడు బిఆర్ఎస్ పార్టీకి దొరికినారు అని సంతోషం వ్యక్తం చేశారు. జాలిగాం రాకేష్ మీరు ఉద్యమకారులు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే వచ్చే కార్పోరేటర్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని వర్షం వ్యక్తం చేశారు. జాలిగాం రాకేష్ అంటే కుత్బుల్లాపూర్, కుత్బుల్లాపూర్ అంటే జాలిగాం రాకేష్ అని అన్నారు. ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆశీర్వాదంతో ఉన్నత రాజకీయ పదవులు ఆశించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి డబ్ల్యూ ప్రెసిడెంట్ బలరాం, జనరల్ సెక్రెటరీ బాలరాజ్, కోశాధికారి పరమేశ్, మరియు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# భరణిపాడులో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర





**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, భరణిపాడు గ్రామంలో మాజీ ఉప ప్రధాని, మహానేత బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, పార్టీ నాయకులు, యువత పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా బాబూ జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తన పరిపాలనా దక్షతతో, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావంతో అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడిగా ఆయన నిలిచారని తెలిపారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన నిరంతర కృషి సమాజానికి ఆదర్శమని అన్నారు. బహుజన, బడుగు బలహీన వర్గాలకు బాబూ జగ్జీవన్ రామ్ జీవితమే స్ఫూర్తి అని, ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విగ్రహాన్ని ప్రతిష్టించడం ద్వారా ఆయన సేవలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ఇటువంటి మహానేతల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా వారి ఆలోచనలను కొత్త తరాలకు చేరవేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విగ్రహ దాత ఏసు ని శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన కమిటీ సభ్యులు, యువతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో మహానేతకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.

# కంటోన్మెంట్‌లో ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వార్డ్-1 చిన్న తోకట్ట (న్యూ బోయినపల్లి), వార్డ్-3 బలంరాయ్ చౌరస్తా, వార్డ్-4 పికెట్ చౌరస్తా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. అలాగే మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పనాస సంతోష్, పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, దేవళ్లపల్లి శ్రీనివాస్, దేవరాజ్, ప్రవీణ్, నర్సింహ, దేవేందర్, గంగారాం, సతీష్, అశోక్, నర్సింగ్ రావు, మల్లేష్, రామ్మోహన్ తదితరులు హాజరయ్యారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్

ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

దొడ్ల వెంకట్ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం లో జన్మించిన జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, అగారిన వర్గాల అభ్యున్నతి కోసం బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలని పోరాడిన గొప్ప మేధావి,దేశానికి ఉప ప్రధానిగా 1977 నుంచి 1979 వరకు అంతే కాకుండా రక్షణ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా సుదీర్ఘంగా పనిచేసిన ఘనుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. నేటి యువత గొప్ప వ్యక్తుల జీవిత సత్యాలను తెలుసుకొని సమాజానికి ఉపయోగపడేలా అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుల సిరిపురం శ్రీనివాస్, పంచలింగాల రాజు,దళిత సంఘం నాయకులు రమేష్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణే లక్ష్యం. సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్‌నగర్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈ రోజు కాగజ్‌నగర్ మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్ చేతుల మీదుగా సిర్పూర్ నియోజకవర్గ కమిటీ మెంబర్‌గా భట్టుపల్లి గ్రామానికి చెందిన బాసిక సత్యనారాయణను మరియు కాగజ్‌నగర్ మండల కమిటీ మెంబర్‌గా ఈస్గాం గ్రామానికి గగన్ రాయ్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్, సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల వజ్రాయుధమని పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఎవ్వరూ దుర్వినియోగం చేయకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం మరియు పారదర్శకతను పెంపొందించడం సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు. అధికారులు కూడా ప్రజలకు సమయానికి సరైన సమాచారం అందించే విధంగా పని చేయాలని, చట్టాన్ని పక్కదోవ పట్టించకుండా ప్రజాహితం కోసం కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి మర్యాదపూర్వక కలిసిన తాండూరు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

రాజకీయ పరిస్థితులపై కీలక చర్చ లు

తాండూరు అభివృద్ధికి కీలక చర్చలు



**విజేత తాండూరు :** ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన వేం, నరేందర్ రెడ్డి నీ తాండూరు కాంగ్రెస్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఉదయం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తాండూరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, అలాగే తాండూరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ఇద్దరు నాయకులు సవివరంగా చర్చించినట్లు సమాచారం.ప్రత్యేకంగా తాండూరు ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతంపై చర్చలు జరిగినట్లు తెలిసింది. భవిష్యత్‌లో ప్రజలకు మరింత సేవ చేయాలనే దృఢ సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

## ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత నారాయణపేట జిల్లా /ఊట్కూర్ :** ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక (చెక్ పోస్ట్) జగ్జీవన్ రామ్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొక్కు శంకర్ , గ్రామ సర్పంచి రేణుక భరత్ , నర్సింగప్ప టీచర్ , నారాయణ టీచర్, రిటైర్డ్ ఎం.ఆర్.ఓ , జయ రాములు, మాజీ ఉపసర్పంచ్ కొండన్ గోపాల్, దశరథ్, తిమ్మప్ప, కొండన్ భరత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,సామాజిక సమానత్వం పోరాటం చేసిన, బడుగు బలహీన వర్గాల నేత అని పేర్కొన్నారు. హక్కుల కోసం బిచ్చమెత్తుకోకండి..పోరాడి సాధించాలని అని పిలుపునిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం, దేశంలో దళితుల అభ్యున్నతి కోసం రాజకీయ రంగంలో సంకీర్ణ ప్రభుత్వంలో మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశ ఉప ప్రధానిగా దేశానికి సేవలు అందించాడు. మరియు కేంద్ర మంత్రిగా అనేక పర్యాయాలు పనిచేసి దేశాభివృద్ధికి ఆయన కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ అంబేద్కర్ సంఘం నాయకులు కొక్కు నరసింహులు, బలరాం, తిమ్మప్ప, వార్డ్ మెంబర్స్ రూప లక్ష్మణ్ ,నరేష్ సువర్ణ రవి, అశోక్ సంఘం నాయకుల యువకులు రఘువీర్ నాగరాజు రఘు పాల్గొన్నారు. తదిత యువకులు పాల్గొనడం జరిగింది...

## మార్కెట్ లోకి రెనాల్డ్ డస్టర్ విడుదల....

రెనాల్ట్ న్యూ డస్టర్ కారును ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం ;** సరికొత్త రెనాల్డ్ డస్టర్ వాహనంతో సరికొత్త అనుభూతిని పొందవచ్చు నని, లేటెస్ట్ ఫీచర్స్ తోపాటు మరింత ఆకర్షణీయంగా మార్కెట్లోకి తీసుకువచ్చారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం – ఉండి రోడ్డులోని హర్ష రెనాల్ట్ షోరూంలో శనివారం రెనాల్ట్ న్యూ డస్టర్ కారును ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. అనంతరం రెనాల్ట్ న్యూ డస్టర్ కారు ను డ్రైవ్ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ స్టైలిష్ లుక్, గుడ్ డ్రైవింగ్ ఫీల్, ఫ్రెండ్లీ బడ్జెట్లో బెస్ట్ ఆప్షన్ ఉంటుందని, ఈ డస్టర్ వాహనం తొలి వెర్షన్ సెన్సేషన్ క్రియేట్ చేసిందన్నారు. కార్యక్రమంలో కనుమూరి రామకృష్ణంరాజు, యర్రంశెట్టి శివకృష్ణ, హర్ష రెనాల్ట్ షోరూం సభ్యులు పాల్గొన్నారు.

## జగమెరిగిన జననేత బాబూ జగ్జీవన్ రామ్....

భీమవరం టిడిపి కార్యాలయంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి....

జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన తోట సీతారామలక్ష్మి....



**విజేత,భీమవరం :** ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం సాగించిన రాజకీయ సవ్యసాచి, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రాం అని భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం పట్టణ టిడిపి కార్యాలయంలో ఆదివారం భారత తొలి ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలుచిరస్మరణీయమన్నారు. టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసుపాదం, మైలబత్తుల ఐజాక్ బాబు, యాళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధానిగా తొలి కార్మిక శాఖ మంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మెరగాని నారాయణమ్మ ముస్లిమ్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళ నాయకురాలు మాదాసు కనకదుర్గ సయ్యద్ నసీమా బేగం భీమవరం పట్టణ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి కృష్ణా ప్రసాద్ టిడిపి నాయకులు మాతా సురేష్ బాబు గంధం రాధాకుమారి విన్నకోట వినాయక్ కాపా అమరబాబు ఎస్సీ సెల్ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం....

పట్టణాల నుంచి గ్రామాల వరకు రోడ్లు అభివృద్ధి....

సమస్యల పరిష్కారం, సంక్షేమ

పథకాల అమలకు అధిక ప్రాధాన్యత...

రూ 2 కోట్ల 89 లక్షలతో కొమరాడ – అనాకోడేరు రోడ్డు, రూ 2 కోట్ల 80 లక్షలతో మొగల్తూరు – వెంప రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన...





**విజేత,భీమవరం :** పట్టణాల నుంచి గ్రామాల వరకు రోడ్డు అనుసంధానంపై దృష్టి పెట్టామని, అన్ని గ్రామాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో రూ 2 కోట్ల 89 లక్షలతో భీమవరం నుంచి ఎల్ విఎన్ పురం రోడ్డు వయా కొమరాడ – అనాకోడేరు రోడ్డుకు, వెంప గ్రామంలో రూ 2 కోట్ల 80 లక్షలతో మొగల్తూరు నుంచి భీమవరం వయా వెంప రోడ్డు పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టిందని, సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలకు అధిక ప్రాధాన్యతఇస్తున్నామన్నారు. భీమవరం నియోజకవర్గంలో నాలుగు ప్రధాన రహదారులున్నాయని, భీమవరం – ఎల్ విఎన్ పురం, భీమవరం – లోసరి, భీమవరం – మత్స్యపురి, నరసాపురం, భీమవరం – కాళీపట్నం రహదారులకు శాశ్వత పరిష్కరం చూపి సిమెంట్ రోడ్లు వేయాలన్నారు. త్వరలోనే ఈ రోడ్డు పనులను పూర్తి చేస్తామని, వెంప గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని అన్నారు. ఎఎంసి చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయని, రహదారుల పనులకు అందరూ సహకరించాలన్నారు . కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెకర్ షబీనా బేగం, గ్రామ మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, గ్రామస్తులు, కార్పొరేషన్ డైరెకర్లు. సొసైటీ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## కేరళంలో 'డబుల్ ఇంజన్' సర్కార్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం: కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ...

రేపు కోలెంచేరిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగ సభ ఏర్పాట్ల పర్యవేక్షించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ...

కొడంగల్లూరు, అలువా నియోజకవర్గాల్లో ఎ.న్డి.ఎ అభ్యర్థులు తరఫున ముమ్మర ఎన్నికల ప్రచారం....



**విజేత,భీమవరం:** కేరళం రాష్ట్ర పురోభివృద్ధి కేవలం (ఎన్ డి ఎ) ప్రభుత్వం ద్వారానే సాధ్యమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. కేరళం ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి, ఎన్డీఏ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఆదివారం ఎర్నాకులం జిల్లా కోలెంచేరిలో జరగనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభ ఏర్పాట్లను శ్రీనివాస వర్మ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని సందర్శించి, భద్రత,జన సమీకరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సభను విజయవంతం చేయాలని ఎన్డీఏశ్రేణులకుపిలుపునిచ్చారు.అంతకు ముందు అలువా నియోజకవర్గ పర్యటనలో భాగంగా సెయింట్ థామస్ కాపుచిన్ ప్రొవిన్షియలేట్ క్రైస్తవ మతగురు వులతో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ,కేంద్ర సహాయ మంత్రి శోభా కరంద్లాజే, సమావేశమై కేరళ అభివృద్ధి, సామాజిక అంశాలపై చర్చించి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం అలువాలోని ఎడతల ప్రాంతంలో పర్యటించి ఎన్డీఏ అభ్యర్థి శ్రీ ఎం.ఏ. బ్రహ్మరాజ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. కొడంగల్లూరు నియోజకవర్గంలోని వెస్ట్ కొరట్టిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ వర్గీస్ జార్జ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేరళంలోని ప్రతి ఇంటికీ అందాలంటే రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్' సర్కార్ రావాల్సిన అవసరం ఉందన్నారు. కేరళంలో కమ్యూనిస్టుల కోటలు ఈసారి బద్దలు కావడం ఖాయం అని ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. కేరళం అభివృద్ధికి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మెదక్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులుగా భట్టు మోహన్ రాజు






**విజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు గా పాపన్నపేట భట్టు మోహన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మెదక్ లో జరిగిన సర్వ సభ్య సమావేశం లో ఎన్నికలు జరిగాయి. గౌరవ అధ్యక్షులుగా సుధాకర్ రాజు, భట్టు వెంకట కిషన్ రాజు (బివికె రాజు), సుదర్శన్ రాజు, చంద్ర శేఖర్ రాజు, నాగరాజు,ప్రధాన కార్య దర్శి గా వెంకట నరసింహ రాజు,కోశాధికారిగా పూర్ణ చందర్ రాజు,ఉపాధ్యక్షులుగా రాజ్ కుమార్ రాజు, రామ రాజు, కార్య దర్శులుగా పృథ్వి రాజు, మోహన్ రాజు, ప్రచార కార్య దర్శిగా భట్టు వికాస్ రాజు, కార్య వర్గ సభ్యులు గా రాజీవ్ రాజు, శ్రీధర్ రాజు, సంతోష్ రాజు, లక్ష్మణ్ రాజు, విద్యాకర్ రాజు, ఎన్నికయ్యారు. కాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా సింగ భట్టు రామరాజు, ఎర్రమ రాజు సాయి వ్యవహ రించారు. జిల్లాలో భట్రాజు సంఘాన్ని బలోపేతం చేసే దిశగా వివిధ ప్రాంతాల్లో పర్యటించి సంఘ పటిష్ఠతకు కృషి చేస్తానని, ప్రభుత్వపరంగా సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందించేందుకు విశేషంగా కృషి చేయనున్నట్లు నూతన అధ్యక్షుడు బి మోహన్ రాజు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకునెందుకు సహకరించిన గౌరవ సభ్యులందరికీ మోహన్ రాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మోహన్ రాజుకు పలువురు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## యువత ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలి..

ప్రభుత్వాలకు ధీటుగా క్రికెట్ మైదానాన్ని నెలకొల్పడం అభినందనీయం...

కేశాపూర్ లో గ్రౌండ్ ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** యువత తమ సమయాన్ని ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. కేశాపూర్ లో వైద్యులు అభినవ్, కిరణ్ కుమార్, చైతన్య కుమార్, ప్రశాంత్ రెడ్డి లు ఏర్పాటు చేసిన రాకెట్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కేవలం వైద్యమే కాకుండా యువత కోసం క్రికెట్ మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అయితే ఆశించిన స్థాయిలో సౌకర్యాలు లేకవడం క్రీడాకారులకు శాపంగా మారిందనన్నారు. జిల్లాలో ఎటువంటి సౌకర్యాలు లేకున్నా అంతర్జాతీయ స్థాయిలో ఆయా క్రీడా అంశాల్లో రాణిస్తున్న క్రీడాకారులు ఎందరో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ...జిల్లాలో మాత్రం స్టేడియం లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే తాను స్టేడియం విషయం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. అలాగే యువత డ్రగ్స్, మద్యం వైపు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలన్నారు. అలాగే అన్ని పార్టీల నాయకులు కలిసి కట్టుగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, నగర మేయర్ ఉమారాణి, డీసీ పీ బస్వారెడ్డి, కేశాపూర్ సర్పంచ్ గంగాధర్, డాక్టర్ మోతీలాల్, బీజేపీ కార్పొరేటర్ లు మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటి రామన్నగూడెం గ్రామానికి చెందిన మడకం.సంతోష్, పండు సందీప్‌లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరు అశ్వరావుపేట మండలం చిచ్చోడి గుంట గ్రామంలో జరిగిన ఒక ఫంక్షన్‌కు హాజరై తిరిగి తమ గ్రామానికి హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌పై వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బచ్చువారిగూడెం గ్రామాన్ని దాటిన అనంతరం గాండ్లగూడెం శివారులోకి చేరుకున్న సమయంలో ఎదురుగా వే వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సంతోష్, సందీప్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో తాటి రామన్నగూడెం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నివాళులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని చింతగూడ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సమక్షంలో ఘనంగా జరిగాయి. ఆయన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చింతగూడ చౌరస్తాకు బాబు జగ్జీవన్ రామ్ పేరు పెట్టాలని సూచించిన ఆయన, చౌరస్తా అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్ల విస్తరణకు సహకరిస్తున్న ప్రజలు, వ్యాపారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ కె.హరిత



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరంభీం జిల్లా, సిర్పూర్, ఆసిఫాబాద్లోని కాగజ్ నగర్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత స్థలాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ కె.హరిత పరిశీలించారు. విద్యాభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఓటరు జాబితా సవరణలో దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈఎస్ఐ ఆసుపత్రి తనిఖీలో సిబ్బంది గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని సూచించారు

# ముఖ్యమంత్రి పర్యటనకు మూడంచెల భద్రత

900 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు.

9 సెక్టార్లు గా విభజించి బందోబస్తు ఏర్పాటు.

హెలిప్యాడ్, మీటింగ్ ప్లేస్, పార్కింగ్,

ట్రాఫిక్ అన్ని ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు.

సిబ్బంది అందరూ కేటాయించిన విధులలో సక్రమంగా ఉండాలి.

వాహనాలు ఎవరికి కేటాయించిన

పార్కింగ్ ప్రదేశాలలో వారే పార్కింగ్ చేసేలా చూడాలన్నారు.

సిబ్బందికి చేయవలసిన విధులపై సూచనలు.

సమావేశానికి వచ్చే ప్రతి ఒక్కరినిద

క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని పిప్రి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా, ఏర్పాటు చేయబడిన బందోబస్తు సిబ్బందితో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సమావేశం నిర్వహించారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సిబ్బంది సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటనకు మూడంచల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని. 900 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సమావేశాన్ని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు ఎవరికి కేటాయించిన విధులలో వారు సక్రమంగా నిర్వహిస్తూ, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బందోబస్తు మొత్తాన్ని 9 సెక్టార్లు గా విభజించి బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెలి ప్యాడ్, కాన్వాయ్, కాన్వాయ్ లో బందోబస్తు, రూట్ బందోబస్తు, మీటింగ్ ప్లేస్, ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్, పార్కింగ్, ట్రాఫిక్, బాంబు స్క్వాడ్ బృందాలు అన్నింటితో 900 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పార్కింగ్ విషయంలో టూవీలర్, ఆటోలు, కార్ల పార్కింగ్ వారికి కేటాయించిన వాటిలోనే పార్కింగ్ చేయాలి. భారీ వాహనాలకు బస్సులకు ఎవరికి కేటాయించిన వారీ పార్కింగ్ చేయాలని తెలిపారు. సోమవారం రోజున ఇచ్చోడా నుండి పిప్పిరి గ్రామం వరకు వన్వేలో ట్రాఫిక్ ఆంక్షలు ఉండనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నిర్మల్ నుండి వచ్చే వాహనాలు బోథ్ ఎక్స్ రోడ్డు మీదుగా బజార్ హత్నూర్ చేరుకొని, సభా స్థలికి రావాలి. ఆటోలు, ద్వి చక్ర వాహనాలు ఇచ్చోడ బస్టాండ్ మీదుగా దిగ్నూర్ గంగాపూర్ లక్ష్మీ నాయక్ తండా మీదుగా సభస్థలం వద్దకు చేరుకోవాలి. 3 అదనపు ఎస్పీలు, 5 డిఎస్పీలు, 21 మంది సీఐలు, 51 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుల్స్, 112 మంది మహిళా సిబ్బంది,120 స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఏఎస్పి లు పి మౌనిక ఐపిఎస్,రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల కుటుంబాలకు అండగా ఎంపీ గోడం నగేష్ ...

మానవతా దృక్పథంతో ముందడుగు.



**విజేత,బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో ఎంపీ గోడం నగేష్ మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న విలేకరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దనగరి వెంకటేష్ పక్షవాతం కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.4 లక్షల చెక్కును అందజేశారు. అలాగే మన తెలంగాణ రిపోర్టర్ ఓర్నీ సంతోష్ తండ్రి స్వర్గస్తులు ఓర్నీ నారాయణ కుటుంబానికి రూ.43,500 ఆర్థిక సహాయం చేశారు. స్థానికులకు సన్నిహితులైన ఈ కుటుంబాలకు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సహాయం చేయడం గమనార్హమని ప్రజలు పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా నిలిచే నాయకత్వమే నిజమైన ప్రజాసేవ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్‌తో పాటు కొత్త శంకర్, చట్ల సుకుదేవ్, సూది నందు, వినాయక్, గణేష్, ఎట్టం రాములు, ప్రసన్నరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి







నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని వక్తల డిమాండ్

ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన

సభలోపాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మల్లి బాబు యాదవ్

**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులపై చిన్నచూపు చూస్తున్నాయని, యాదవుల జనాభా 18% ఉన్నప్పటికీ జనాభాకు తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని, అందుకే రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు సంఘటిత శక్తిగా ఉంటే రాబోయే రోజులలో యాదవులకే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సన్మాన గ్రహీత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, పేర్కొన్నారు. ఆదివారం నాడు ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తి, వ్యవసాయంతోపాటు విద్యకు ప్రాధాన్యత నివ్వాలని, చదువుకున్న వాళ్ళకే రాజకీయ పరిజ్ఞానం ఉంటుందని, విద్యాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఆర్థిక సహాయం చేస్తానని, అన్ని వర్గాల రాజకీయాలు అయిపోయాయని, రాబోయే తరం రాబోయే రాజకీయ భవిష్యత్తు యాదవులయిదేననిఏ అవకాశం వచ్చినా, ఏ సమస్య వచ్చినా ఐక్యంగా ఉండే సాదించాలని పిలుపునిచ్చారు. వక్తలు మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ యువజనజిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, గంగదేవుల లోకేష్ యాదవ్, వాగదాని పుల్లారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలకు, కొట్లాటలకు ఉద్యమాలకు ప్రాణాలు పోగొట్టుకోవడానికి యాదవుల ను అగ్రకులాలు వాడుకుంటున్నాయని మనమందరం ఐక్యంగా ఉంటే రాజకీయ పదవులు మనకే వస్తాయని, పేర్కొన్నారు.మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ఖమ్మం గొర్రెల మార్కెట్ యార్డు కొరకు నిధులు మంజూరు చేయాలని, కోకాపేట లోని యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించాలని,తదితర వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్లు లోడిగ వెంకన్న, దుబాకుల వెంకటేశ్వర్లు, చంద్రకాని రమణ తెల్లబోయిన వెంకటరమణ, మేకల మల్లిఖార్జున రావు,దుబాకుల శ్రీనివాస్, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, కంబాల ముసలయ్య, ఎడ్ల వేణు వేల్పుల కుమార్, అడ్డగోడా ఐలయ్య, మంద నాగేశ్వరావు,పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్,అల్లిక అంజయ్య,బుక్కా కృష్ణవేణి, ఎనిక రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, యరగొర్ల హనుమంతరావు, చంద్ర కాని గురుకృష్ణ, వెన్నపూసల సీతారాములు, మొగిలి అప్పారావు,బోళ్ల గంగారావు , కుటుంబరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు,వెన్నవెల్లి వీరయ్య దూళిపాల రాంబాబు, మారుతి ఎట్టయ్య, మల్లెబోయిన శ్రీనివాస్, బోయిన కుమారి,ఏనుగు మహేష్, మాలాది శిరీష, చంద్రకాని రాము,మరియు సర్పంచులు ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ బూత్ లెవెల్ ఇన్చార్జిగా గాలి అనిల్ కుమార్.!

అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన కొడకంచి శ్రీనివాస్ గౌడ్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ కు పార్టీ అధిష్టానం కీలక బాధితులు అప్పగించిన సందర్భంగా మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గాల బూత్ లెవెల్ కోఆర్డినేటర్గా గాలి అనిల్ కుమార్ ను నియమించినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్య గారికి, సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీసీ బిడ్డగా గాలి అనిల్ కుమార్ నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్ద పీట వెయ్యడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, అన్నివర్గాల ప్రజలకు సముచితమైన స్థానం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకాంచి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## పాఠశాలలో ఆరుగురు యువకులు పేకాట..!

పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీస్లు

రూ. 3,050 నగదు

తాండూరు స్టేషన్లో కేసు నమోదు



**విజేత తాండూరు :** తాండూర్ పట్టణంలోని మాణిక్ నగర్ ప్రాంతంలో ఓ పాఠశాల ఆవరణలో పేకాట ఆడుతూ ఆరుగురు పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు పకడ్బందీ వచ్చి పట్టుకున్నారుఈ సంఘటన ఆదివారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు పట్టణంలోని మాణిక్‌నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేకాట ఆడుతున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాడులు చేశారు. ఈ దాడుల్లో బండి శ్యామ్, కె. చందర్, నస్కంటి నర్సింలు, అలంపల్లి రాము, బిచం రాజు, వి. తిరుపతి అనే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా వారి వద్ద నుండి రూ. 3,050 నగదును, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. వారిని తాండూరు పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## గోటి తలంబ్రాల్లో నెంటూర్ గ్రామం ఆదర్శం

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

ఆధ్యాత్మికంగా ముందున్న నెంటూర్ భక్తులు

సీతారాముల జ్ఞాపిక అందజేసిన రామకోటి సంస్థ



**విజేత గజ్వేల్ :** భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించి అన్ని గ్రామాలకు ఆదర్శంగా నెంటూర్ గ్రామం నిలిచిందని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు.ఆదివారం నాడు నెంటూర్ హనుమాన్ భక్త బృందానికి సీతారాముల జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమంలో అన్ని గ్రామాలు పాల్గొని గోటితో వడ్లను ఓలిచి భక్తితో భద్రాచల సీతారాముల కల్యానానికి అందించారన్నారు.అన్ని గ్రామాలు కూడా రామభక్తిని చాటుకున్నాయన్నారు. అందులో నెంటూర్ గ్రామం నుండి 151 కాలశాలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గోటి తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి అందించి ఆదర్శంగా నిలిచిందన్నారు.అదే విధంగా రామకోటి సంస్థ నిర్వహించిన రామ శివ లిఖిత యజ్ఞంలో నెంటూర్ గ్రామం పాల్గొన్నదన్నారు. వినాయక చవితికి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి రామకోటి సంస్థ ద్వారా ప్రశంసలు అందుకుందని గుర్తుచేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఘన నివాళి

మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



దేశ చరిత్రలో సామాన్యుడిగా పుట్టిన మహానుభావులలో బాబు జగ్జీవన్ రామ్1908లో బీహార్‌లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన జగ్జీవన్ రామ్ మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కుల వివక్షను అనుభవించారు. కానీ ఆ అవమానాలు ఆయనను కుంగదీసినవి కాదు కదిలించాయి, పోరాటానికి ప్రేరేపించాయి. విద్య ద్వారా, ఆలోచన ద్వారా, ధైర్యం ద్వారా ఆయన ఎదిగారు.స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ మరియు జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహానేతలతో కలిసి ఆయన పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా, వ్యక్తికి స్వేచ్ఛ, సమానత్వం కూడా రావాలని ఆయన కోరుకున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఆయన అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు కార్మిక శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రి. ముఖ్యంగా 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో నిలిచిపోయాయి.1971 ఇండో-పాక్ యుద్ధం సమయంలో ఆయన నాయకత్వం భారత విజయంలో కీలక పాత్ర పోషించింది.కానీ ఆయన గొప్పతనం పదవుల్లో కాదు పేదల పట్ల ప్రేమలో ఉంది, అణగారిన వర్గాల పట్ల నిబద్ధతలో ఉంది. దళితుల అభ్యున్నతికి నేర్పుతుంది.ఎన్ని అవమానాలు ఎదురైనా, మన లక్ష్యం మీద దృష్టి ఉంటే విజయం సాధించవచ్చు. ఈరోజు మనం ఆయనను స్మరించుకోవడం అంటే కేవలం గౌరవం కాదు ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమానత్వం కోసం పనిచేయడం.. ఈ కార్యక్రమంలో బైరం శివకుమార్ మన్నె కృపానందం మైస విజయ్ అంబేద్కర్ సంఘం నాయకులు ప్రజాసంఘా నాయకులు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వారి హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ పోరు-మల్లారెడ్డి



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం జగ్జీవన్ రామ్ గారు చేసిన పోరాటం మరువలేనిదని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గుర్తు చేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గం బాలంరాయిలో మాజీ ఉపప్రధాని, సమతా మూర్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం నేటి యువత కు ఆదర్శం అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితంను త్యాగం చేశారాని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నేతలు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు గర్భిణీకి డెలివరీ చేసిన మగ్దుంపూర్ గ్రామ మహిళా మణులు!

అభినందించిన గ్రామస్తులు!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని దొంతి ప్రయాణ ప్రాంగణంలో పురుడు నొప్పులతో బాధపడుతున్న రాజస్థాన్ వలస కూలి అయిన మంజుల పురిటి నొప్పులతో బాధపడుతూ ఆరోగ్య కేంద్రానికి తూప్రాను వెళ్ళడానికి దొంతి బస్ ప్రయాణ ప్రాంగణం వద్ద వేచి చూడడంతో,పక్కనే ఉన్న గమనించిన గ్రామస్తులు మున్ని బేగం,షకీరాబేగం,ముబిన బేగం,గోరి బేగం,పురుడు పోయడంతో పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది.కాలనీవాసులు దగ్గరుండి ఆమె బాగోవులు చూడడం జరిగింది.తర్వాతి సమయంలో తూప్రాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో,ఆరోగ్య కేంద్రం అంబులెన్స్ సిబ్బంది విచ్చేసి,తూప్రాన్ లోని ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లడం జరిగింది.తల్లి పాప క్షేమంగా సురక్షితంగా ఉన్నారు.మగ్దంపూర్ గ్రామంలోని ఎనిమిదవ వార్డులో జరిగిన సంఘటన మానవసే మాధవ సేవగా భావించి కాలనీవాసులు నిండు బాలాంతకు పురుడు పోయడం జరిగింది.గ్రామస్తులు అభినందించారు.

## యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.!

యతిన్ ట్రస్ట్ చైర్మన్ మెగావత్ రవి నాయక్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండలం కేంద్రంలోని లింగాజిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన యతిన్ ట్రస్ట్ చైర్మన్ మెగావత్ రవి నాయక్ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించడం లక్ష్యంగా,యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని,గ్రామానికే పరిమితం కాకుండా మండలానికి జిల్లా వ్యాప్తంగా యతిన్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి అని తెలిపారు.అనుభవజ్ఞులైన వైద్య బృందంచే గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి,ఉచితంగా మందులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ అమృత అశోక్ గౌడ్,ఉపసర్పంచ్ గన్యా నాయక్,గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు,నాయకులు అరవింద్ గౌడ్,రాజు,రమేష్,శేఖర్, శ్రీనివాస్,మెగావత్ రమేష్,గ్రామ పెద్దలు రాయిని రాములు,వెంకటేష్ గౌడ్,ఎరుకలి ఎల్లం,రాయిని యాదగిరి,రామావత్ గేమియా చెంది దుర్గయ్య గ్రామ యువకులు గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన పిరికిపంద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు




**విజేత తాండూరు :** "ఇందిరమ్మ రాజ్యం" అని చెప్పుకుంటూ, రేవంత్ రాష్ట్రాన్ని పూర్తిగా "గూండాల రాజ్యం"గా మార్చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదు? కాంగ్రెస్ సన్నాసుల్లారా! మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటాం. ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం!

## మర్కూక్ లో ఘనంగా సబాబు జగజ్జివన్ రామ్ 118 వ జంయంతి వేడుకలు



**విజేత గజ్వేల్ :** సబాబు జగజ్జివన్ రామ్ 118 వ జంయంతి ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రత్యేకించి యువతరం విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు,కిషోర్ కుమార్ కిష్టయ్య, వార్డ్ సభ్యులు జితేందర్ రెడ్డి, రవి, రాజు, రమేష్ గుప్త అంజిరెడ్డి,బాబు,సురేష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ,జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జగజ్జీవన్ చౌక్ లో స్వేరో జిల్లా మాజీ అధ్యక్షుడు లు పెంటపర్తి ఉషన్న,ఆశన్న ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భారత తొలి దళిత ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు జరపడం జరిగింది. స్థానిక విద్యాలయాల్లోని అసమానతలను మొదలుకొని యూనివర్సిటీ లవరకు స్థానిక రాజకీయాలను మొదలుకొని ఢిల్లీ ని శాసించే రాజకీయ అసమానతల వరకు అడుగడుగునా ప్రశ్నిస్తూ పరిష్కరిస్తూ రాబోయే తరాలకు దిశానిర్దేశం చేసిన దార్శనికుడని ఆయన చేసిన సేవలను గుర్తుచేస్తూ భావితరాల స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో సభ్యులు సంతోష్,యువజన సంఘ నాయకులు..తదితరులు పాల్గొన్నారు.

## టీజీవో మహబూబాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీనివాస్ ని పరామర్శించిన టి జిఈ జె ఎ సి



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** ఇటీవల బైపాస్ ఆపరేషన్ జరిగింది వారిని పరామర్శించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జెఎసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు మరియు టీజీవో జిల్లా కార్యదర్శి మోది వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్ ఎస్ జైపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, ఏలూరు కోణార్, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్, సూరంపల్లి రాంబాబు, డాక్టర్ పి విజయ్ కుమార్, మేకల గోపాలకృష్ణ , గుమ్మడి మల్లయ్య, అంతోటి తిరుపతిరావు, టీఎన్జీవో నాయకులు ఎర్రమల?ల శ్రీనివాస రావు, టీఎన్జీవో పట్టణ అధ్యక్షులు ప్రభాకర చారి, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్







**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో మెయిన్ రోడ్ నందు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ యండి రెహానా బేగం తో కలిసి మహనీయుడు భారత ఉప ప్రధాని బాబూజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, యండి కమల్ పాషా, కౌన్సిలర్ లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి,గ్రాడ్ మౌలాలి, నాయుడు వెంకటేశ్వరరావు, కనపర్తి కుమారి,ఐ శ్రీను,రవి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిపోలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**విజేత, సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఆయన చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు. భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జగన్నాథం, వెంకటయ్య, బసవయ్య, బాలస్వామి, టీ ఐ త్రీ జాకబ్, ఏడీసీలు కిరణ్ బాబు, కాంతారావు, సత్యం వీరితోపాటు గ్యారేజీ సిబ్బంది అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అక్షరవిజేత,టేక్మాల్ ;** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. అందరూ సమానమేనని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎలిక్ట్రిక్ డి ఇ చింత అమృత,ఆదర్శ యువజన సంఘశే ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ముఖ్య సలహాదారులు లక్ష్మయ్య, దేవేందర్,శివ సభ్యులు భూమేష్,ప్రసాద్,రాజేష్,శివ లింగం తదితరులు పాల్గొన్నారు..

## యలమంచిలి తండా లో లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**విజేత మరిపెడ :** డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ మండల మాకుల తండా సమీపం లో ఉన్న మాకుల క్షేత్రం లో ఏప్రిల్ 15 న జరిగే బండ్లు తిరిగే కార్యక్రమ రోజున జరిగే లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్ ను యలమంచిలి తండా సర్పంచ్ బానోతు భద్రు నాయక్ ఆధ్వర్యం లో చేశారు. ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని భావసంగ్ మహారాజ్ పేరును మాకుల క్షేత్రం లో విస్మరించడం తగదు అని తెలిపారు .అలాగే మ్యారామా భవానీ పేరు మీద గత సంవత్సరం 2025 ఏప్రిల్ 9 న విగ్రహ ప్రతిష్ట చేసి ఒక ఏడాది కావస్తున్న ఇప్పటి వరకు శిలా ఫలకం ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అని గుర్తు చేసారు. ఎక్కడ బోర్డు లు కూడా ఏర్పాటు చేయకపోవడాన్ని తీవ్రముగా తప్పు పట్టారు.లంబాడీల అనేవాళ్ళు ఉన్న ప్రతి క్షేత్రం లో ఈ రోజు ఇదే తంతు నడుస్తుంది అని దీన్ని లంబాడీల రాజకీయ ప్రతినిధులు చూస్తూ చోద్యం చూస్తున్నారు మీరు జోక్యం చేసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారు అని హెచ్చరించారు. ఇప్పటికీ అయిన జాతి కోసం,జాతి ఆనవాళ్ల కోసం ప్రత్యేక శ్రద్ధ మీరు చేయించాలి అని ప్రజాప్రతినిధులకు సూచించారు.ఈ కార్య క్రమం లో లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ బానోతు ప్రవీణ్ నాయక్, మరిపెడ మండల నాయకులు రాజేష్ నాయక్, నర్సింహుల పేట మండల అధ్యక్షులు బానోతు రాజేందర్ నాయక్, తండా నాయకులు, తండా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అక్షరవిజేత,టేక్మాల్ ;** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శనీయుడని అన్నారు. అందరూ సమానమేనని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎలిక్ట్రిక్ డి ఇ చింత అమృత,ఆదర్శ యువజన సంఘశే ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ముఖ్య సలహాదారులు లక్ష్మయ్య, దేవేందర్,శివ సభ్యులు భూమేష్,ప్రసాద్,రాజేష్,శివ లింగం తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం







**విజేత,కరీంనగర్ టౌన్ :** హిందూ సమ్మేళనం భాగ్యనగర్ సంతోష్ నగర్ మరియు కురుమవాడ బస్తీ కరీంనగర్ లో నిర్వహించిన అట్టహాసంగా హిందూ సమ్మేళనానికి విచ్చేసిన ముఖ్య అతిథి ముక్తానంద స్వామి జి బోయినపల్లి, అధ్యక్షులు చిదుర సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ముందుగా గోమాత పూజ ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి వందేమాతర గీతాలపనతో ప్రారంభించారు మహిళా వక్త డాక్టర్ కాసం నీలిమ, మరియు ముఖ్య వక్త బాణాజి సమ్మేళనాన్ని పరిష్కరించుకొని మాట్లాడుతూ హిందూ సమాజాన్ని మేలుకొలపాలని హిందువులంతా ఐక్యతగా ఉండాలని హిందువులు భారత దేశంలో పుట్టినందుకు గర్విస్తున్నామని హిందువులందరూ ఏకమై గడప లోపల కులం గడప దాటితే హిందువులం అనే నినాదం తో ప్రతి ఒక్కరూ హిందువుగా బాధ్యతలు నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పిల్లలు నృత్యం చేశారు. డాన్సులు చేపట్టారు హనుమాన్ చాలీసా కూచిపూడి నృత్యం మరియు మధ్య మధ్యలో పాటలు పాడి ప్రజలను ఆహ్లాదపరిచారు ఇందులో ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## గురువుకు ఘన సత్కారం పదవీ విరమణ సన్మానం

### రూ.50 వేల విరాళం సరస్వతీ విగ్రహ ఆవిష్కరణ... స్మారక కళావేదిక ప్రారంభంలి



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం తుంబూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా సేవలందించి పదవీ విరమణ పొందిన దయాకర్ రెడ్డి దంపతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి దంపతులు పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇది విద్యాభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో భాగంగా దయాకర్ రెడ్డి కుమార్తె, అల్లుడు మౌనసాహితి, సాత్విక్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.50,000 విరాళాన్ని ప్రకటించారు. అదేవిధంగా, చీకటి సీతారామయ్య స్మారకార్థం “స్మారక కళావేదిక”ను ప్రారంభించారు. ఈ వేదికను ఆయన భార్య రఘుపతమ్మ పేరుతో, వారి కుమారుడు చీకటి చిట్టిరావు నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు దయాకర్ రెడ్డి చేసిన విద్యాసేవలను ప్రశంసిస్తూ, ఆయన మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్



**విజేత :చిగురుమామిడి :** అణగారిన వర్గాల అభ్యున్నతి,సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ అని ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్ అన్నారు.చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో సర్పంచ్ బోయిని రమేష్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త,డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో, గ్రామ ప్రజల తో కలిసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోయిన రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనగారిన వర్గాల హక్కులు,అంటరానితనం, కుల రహిత సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప మహనీయుడని అన్నారు..దేశంలో సామాజిక న్యాయం,సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు.దేశ ఉప ప్రధానిగా దళితుల హక్కులను కాపాడుతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా పరిపాలన అందించిన గొప్ప పరిపాలన దక్షుడని పేర్కొన్నారు.భారతదేశ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్ గా సేవలందించారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తి అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూదరి పర్శరాములు, వార్డుసభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్,పోతరాజు మునిందర్,వేల్పుల శ్రీకాంత్,పూదరి రేణుక, దొనపాటి స్రవంతి,గ్రామ ప్రజలు ముంజ చంద్రయ్య, పోతరాజు భాస్కర్,గుడిసె రాజు,వరికోలు హరీష్,పచ్చిమట్ల అజయ్ కొమిరే ఆదర్శ్, దొనపాటి అజయ్ రెడ్డి,బోడకుంట అంజనేయులు,బిల్ కలెక్టర్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకం - ప్రతిభా పాఠశాల లెక్చరర్ బంకా కరుణాకర్





**విజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :** నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు గ్రామ పురవీధుల్లో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకుల బైక్ ర్యాలీ పాత మార్కెట్ వద్ద జయంతి వేడుకల సభ నిర్వహణ భారతదేశ మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని శ్రీశైలం ప్రతిభా పాఠశాల లెక్చరర్ బంకా కరుణాకర్ తెలిపారు. ఆదివారం డా. బాబు జగ్జీవన్రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని సున్నిపెంట గ్రామంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ శ్రీశైలం మండల అధ్యక్షులు వేశపోగు కమలాకర్, ప్రధానకార్యదర్శి తాళ్లూరి ప్రసన్న, కోశాధికారి యలమంటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాత మార్కెట్ నుంచి డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. పాతమార్కెట్ నుంచి పూర్ణానంద ఆశ్రమం, అక్కమ్మసెంటర్, బస్టాండ్, అంబేద్కర్ సెంటర్ చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి నినాదాలు చేసుకుంటూ కాకులసెంటర్, తహసీల్దార్ కార్యాలయం, బండ్లబజార్ నుంచి పాతమార్కెట్ చేరుకున్నారు. అనంతరం పాత మార్కెట్ వద్ద జయంతి వేడుకల సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రతిభా పాఠశాల లెక్చరర్ బంకా కరుణాకర్, ఎస్సీ వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేశపోగు లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి వేశపోగు లక్ష్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వంలో రక్షణ. కార్మిక, న్యాయ ఇంకా మరెన్నో మంత్రి పదవుల్లో పనిచేయడంతో పాటు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసి అనేక సేవలందించారని అన్నారు. దళితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, దళితులను ఉన్నతస్థాయికి తీసుకువచ్చేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. దళితులుడు. కాబట్టే జగ్జీవన్ రామ్ ప్రధాని కాలేదని అవేదన వ్యక్తం చేశారు. సబ్ ప్లాన్ నిధులు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, జాబ్ మేళా లు యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళితులకు అంబేద్కర్. డా. బాబు జగ్జీవన్ రామ్ ఇద్దరు రెండు కళ్ళ లాంటి వారని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి బంకా కరుణాకర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్కూల్ విద్య నుంచే వివక్షను ఎదుర్కొని, దానిపై పోరాటం ప్రారంభించారని అన్నారు. తాను చదువుకునే సమయంలో తాగునీటి విషయంలో హిందువులకు, ముస్లింలకు వేర్వేరు తాగునీటి కుండలను ఏర్పాటు చేయడం, దళితులను అస్సలు ఏర్పాటు చేయకపోవడంపై అప్పట్లోనే పోరాటం చేసి అందరికి సమానంగా ఒక తాగునీటి కుండను ఏర్పాటు చేయించారని అన్నారు. అనంతరం ఉన్నత విద్యాభ్యాసంలో కూడా కుల వివక్షను ఎదుర్కొన్నారని అన్నారు. దళితుల జీవన పరిస్థితుల మార్పుకోసం అనేక పుస్తకాలను చదివి, అనేక పోరాటాలు చేశారని అన్నారు జగ్జీవన్ రామ్ జీవిత చమరాంతం వరకు కుల వివక్షను ఎదుర్కొన్న పోరాట యోధుడని కొనియాడారు. గత 10ఏళ్లలో తెలుగు రాష్ట్రాల్లో దళితులపై అనేక దాడులు జరుగుతున్నాయని. గతంలో కుల వివక్ష. ప్రస్తుతం మత వివక్ష జరుగుతుందని పేర్కొన్నారు. సమాజాన్ని, ప్రభుత్వాలను పశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని సూచించారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళిత హక్కుల కోసం పోరాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల ఉప కోశాధికారి మేకల కిషోర్ బాబు, మండల వైస్ ప్రెసిడెంట్ నారి పవన్, జవాజి చిన్నరాజు, నారి రాజు, బందూరి ప్రవీణ్ , జాయింట్ సెక్రటరీ వేశపోగు చిన్న రమేష్, పోగులురీ కాశి, జవాజి చిన్న బాబు, దర్శనం రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పులుకురి రాము, ఆలేటి ప్రదీప్, పెరుమాల కిరణ్, దర్శనం సురేష్, పబ్లిసిటీ సెక్రటరీ మన్యం సునీల్, నారి నాగరాజు, దుగ్గేం వంశీ, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కె. రాజేష్, ఎం. వెంకటయ్య, యు. ప్రసాద్, వై. సతీష్, ఎం. ఇస్సాకు, పి. సుకుమార్, బి. కిరణ్, బి. దేవదానం, ఎం. విజయ్, వై. దేవప్రకాష్, వై. చిన్న యాకోబు, బి. వినయ్, ఎం. యేసు బాబు, యు. పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది నిత్యకృత్యం పట్టించుకునే నాదుడె లెడాయె

### రోడ్డు విస్తరణ నిజమేనా అంటున్న ఈ ప్రాంత వాసులు

### జనాలను మభ్యపెట్టాలనికె రోడ్డు కొలతలు

### ట్రాఫిక్ నియంత్రణ కై కానిస్టేబుల్ ను నియమించాలని కోరుతున్న స్థానికులు



**విజేత గోపాలపట్నం::** సాయంత్రం ఐదు గంటలయిందంటె చాలు ఈ ప్రాంతం వచ్చెపోయె వాహనాలతొ క్రిక్కిరిసిపోతుంది,వచ్చెవాహనాలు వెల్లవు పోయె వాహనాలు పోవు,ఇలా పోరా అంటె వీడికి కోపం,అలాపోరా అంటె వాడికి కోపం, పుండు మీద కారం జల్లినట్లుగా ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న చోటె పైపులైను పగిలిపోవడంతొ పెద్ద గుంత తవ్వి వదిలేయటంతొ సమస్య మరీ జటిలమయి పోయింది,ఆ ప్రాంతం జివిఎంసి 89 వ వార్డు కొత్తపాలెం, ఈ ప్రాంతంలో రాను రాను ట్రాఫిక్ పెరుగుతుంది తప్ప తగ్గటంలేదు, ముఖ్యంగా అపోలో ఫార్మసీ జంక్షన్ లొ మలుపులొ మరీ రహదారి చిన్నదయిపోవడంతొ వహనాలు రాకపోకలు కు తీవ్ర అంతరాయం కలుగుతోంది,ఇది నిత్యకృత్యం అయిపోయింది,ఇకనుండి రోజు ఈ ప్రాంతంలో ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు,ఒకానొక సమయంలో వాహనచోదకులు కొట్టుకునె పరిస్థితులు కూడా దాపురిస్తున్నాయి,ఈ మధ్యకాలంలో రోడ్డు విస్తరణ అంటూ స్థానిక ప్రజాప్రతినిధి సమక్షంలో కొలతలు కూడా వేసేసారు,కొలతలు వేసి సుమారు రెండు నెలలు కావస్తున్నా రోడ్డు విస్తరణ జరగలేదు,అయితే రోడ్డు విస్తరణ ఆగిపోవడానికి కారణం ఈ ప్రాంతంలో ఉన్న బడాబాబుల ఆస్తులు రోడ్డు విస్తరణలో కోల్పోవలసి వస్తుందని అందువల్లె రోడ్డు విస్తరణ ఆపేసారని ఈ ప్రాంతంలో జనం ఒక నిర్ధారణకు వచ్చేసారు,ఇక రోడ్డు విస్తరణ పాయె అంటూ వ్యంగ్యంగా మాట్లాడుతూ రోడ్డు విస్తరణ అన్నది ఒట్టి బూటకం,ప్రజల్ని మభ్య పెట్టడానికి మాత్రమే కొలతలు వేసారని జనం గుసగుసలాడుకుంటున్నారు, రోడ్డు విస్తరణ జరిగెవరకైనా ఒక కానిస్టేబుల్ ను ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఏర్పాటు చేయాలని,రోడ్డు విస్తరణ అన్నది నిజమయితె తొందరగా విస్తరణ గావించి కొత్త పాలెం ప్రజల వెతలు తీర్చే విధంగా స్థానిక ప్రజాప్రతినిధి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అభివృద్ధికి మారుపేరు మల్ రెడ్డి రంగారెడ్డి

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 24 గ్రామ పంచాయతీలకు నిర్మల్ పురస్కార్ అవార్డు తెచ్చిన ఘనత మల్ రెడ్డిది.

### మా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు.

### రాజకీయాలలో ఎదగాలంటే ప్రజల తీర్పును గౌరవించాలి.

### ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల పర్వం ముగిసిన తర్వాత మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బదులుగా ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ వార్డ్ కౌన్సిలర్ నీళ్ల భాను గౌడ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలి కాబట్టి మాకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలి కాబట్టి ఎన్నికలో పాల్గొనడం జరిగిందని, మీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైన మీకే నమ్మకం లేకపోవడంతో ఒక అభ్యర్థిని తీసుకురావకపోవడంతో వాళ్ల కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించడంతో ఆరోజు వాయిదా వేయడం జరిగింది అని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రమేయం ఏముందని, మీ బిఆర్ఎస్ అభ్యర్థుల పట్ల మీకు నమ్మకం లేక 51 రోజులు పారిపోయి తల దాచుకుని వచ్చి మా ఎమ్మెల్యే పైన అనుచిత వాక్యాలు చేయడం అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు మన స్థాయి ఏమిటి అనేది ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఉందని మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని ప్రజాస్వామ్యాన్ని గౌరవించి ముందుకెళ్లాలని లేదంటే ప్రజలు సరైన తీర్పునిస్తారన్నారు. ఒక్క మున్సిపాలిటీ గెలుచుకుని ఇంత విర్రవీగితే ఎలాగని, గతంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ, ఆదిభట్ల మున్సిపాలిటీలో మీరు చేసిన పని ఏమిటి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా పనులు జరుగుతున్నాయి అన్నారు. కౌన్సిలర్ ఇందూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో డబ్బుతో ఓటర్లను ప్రలోభ పెట్టి ఒకటి, రెండు సీట్లు అధికంగా గెలిచినంత మాత్రాన అహంకారంతో ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, వాళ్లు చేసిన తప్పు వాళ్లకే గుదిబండగా మారి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలరే హైకోర్టుకి వెళ్లి స్టే తేవడంతో ఎన్నిక ప్రక్రియ వాయిదా వేయడం జరిగిందని, దిగజారుడు మాటలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయకుండా హుందాగా వ్యవహరించాలని హెచ్చరించారు.ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలలో కూడా ఒక క్రమశిక్షణ పద్ధతి, మార్గదర్శకం ఉండాలని స్థాయిని బట్టి మాట్లాడే విధానం ఉండాలని, పెద్ద స్థాయి వారిని దూషించడం వల్ల నలుగురులో మెప్పు పొందచ్చుఅనే ఆలోచన ధోరణి మార్చుకోవాలన్నారు. గత ఎన్నికల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు 40 వేల మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారని, ఇప్పుడు కూడా నైతికంగా ఎక్కువ సీట్లు సంపాదించినప్పటికీ మెజారిటీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే తగ్గాయని రాజకీయాల్లో ఎదగాలంటే పెద్దలను గౌరవించాలని, ప్రజలను గౌరవించాలని, ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా పనిచేసిన మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హయత్ నగర్ మండలానికి 27 గ్రామపంచాయతీలు ఉంటే, 24 గ్రామ పంచాయతీలకు నిర్మల్ పురస్కార్ అవార్డు తీసుకురావడం జరిగింది అన్నారు. 1994లో మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యే గెలిచినప్పుడు నీ వయసు ఎంత అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ పోరులో రాజస్థాన్‌దే విజయం

# 6 పరుగుల తేడాతో గుజరాత్ ఓటమి

ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం- గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విక్టరీ



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం సాధించింది. శనివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో ఆరు పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్ నిర్దేశించిన 211 లక్ష్యఛేదనలో గుజరాత్ 20 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 204 పరుగులే చేసింది. సాయి సుదర్శన్ (77 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించాడు. చివర్లో రషీద్ ఖాన్ (24), రబాడ (23) పోరాడినప్పటికీ ఫలితం దక్కలేదు. రాజస్థాన్ బౌలర్లలో రవి బిష్ణోయ్ 4 వికెట్లు దక్కించుకోగా, రియాన్ పరాగ్, నంద్రె బర్గర్, తుషార్ దేష్ పాండే చెరో 1 వికెట్ పడగొట్టారు.

### ఆఖర్లో ఉత్కంఠ

16 ఓవర్లకు గుజరాత్ స్కోర్ 171-7. అప్పటికి విజయానికి 24 బంతుల్లో 40 పరుగులు కావాలి. అయితే ఈ దశలో క్రీజులో ఉన్న రషీద్ ఖాన్, రబాడ రాజస్థాన్ ను టెన్షన్ పెట్టారు. స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టును విజయం దిశగా నడిపించారు. బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్లో రెండు ఫోర్లు సహా 10 పరుగులు రాబట్టారు. తర్వాత సందీప్ శర్మ వేసిన 18వ ఓవర్లో రషీద్ ఓ ఫోర్ బాదగా, రబాడ సిక్స్ కొట్టాడు దీంతో 15 పరుగులు వచ్చాయి. అప్పుడు సమీకరణం 12 బంతుల్లో 15 రన్స్ కావాలి. దీంతో గుజరాత్ విజయం దాదాపు ఖరారు అనుకున్నారంతా. కానీ 19వ ఓవర్లో జోఫ్రా ఆర్చర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇందులో నాలుగే పరుగులు ఇచ్చాడు. ఇక లాస్ట్ ఓవర్లో 11 పరుగులు కావాల్సి దశలో కెప్టెన్ రియాన్ పరాగ్ దేశ్ పాండేకు బంతినిచ్చాడు. అతడు నమ్మకం నిలబెట్టుకున్నాడు. తొలి బంతి వైడ్ కాగా, తర్వాత మూడు బంతుల్లో వరుసగా 3 సింగిల్స్ వచ్చాయి. రెండు బంతుల్లో ఏడు పరుగులు కావాల్సిన దశలో రషీద్ ఔటయ్యాడు. ఆఖరి బాల్ కూడాడాట్ కావడంతో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో నెగ్గింది.

### జైస్వాల్- జురెల్ అదరహో

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 210 రన్స్ చేసింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (55 పరుగులు), ధ్రువ్ జురెల్ (75 పరుగులు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. మరో ఓపెరన్ వైభవ్ సూర్యవంశీ (31 పరుగులు, 18 బంతుల్లో), షిమ్రోన్ హెట్ మయర్ (18 పరుగులు, 8 బంతుల్లో) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 2, మహ్మద్ సిరాజ్, అశోక్ శర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, రీషీద్ ఖాన్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఐపీఎల్‌లో 7వ లేదా అంతకంటే కింది స్థానంలో బౌలింగ్ చేసి 4 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించిన బౌలర్లు 5/18 - వానిందు హసరంగ సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబయి, 2022

4/6 - రోహిత్ శర్మ (దక్కన్ ఛార్జర్స్) జం ముంబయి ఇండియన్స్, సెంచూరియన్, 2009
4/29 - పాల్ వాల్తాటీ (పంజాబ్ కింగ్స్) జం దక్కన్ ఛార్జర్స్, హైదరాబాద్, 2011
4/29 - యువరాజ్ సింగ్ (పుణె వారియర్స్ ఇండియా) దక్కన్ ఛార్జర్స్, ముంబయి, 2011
4/37 - యష్ ఠాకూర్ (లఖ్ నవూ సూపర్ జెయింట్స్) పంజాబ్ కింగ్స్, మొహాలి, 2023
4/41 - రవి బిష్ణోయ్ (రాజస్థాన్ రాయల్స్) జం గుజరాత్ టైటాన్స్, అహ్మదాబాద్, 2026

### రషీద్ ఖాన్- రబాడా

గుజరాత్ టెయిలెండర్లు రషీద్ ఖాన్- రబాడా అరుదైన ఘనత సాధించారు. ఈ ఇద్దరు 8వ వికెట్ కు 30 బంతుల్లోనే 43 పరుగులు జోడించారు. ఈ జోడీ గుజరాత్ విజయంపై ఆశలు రేకెత్తించింది. ఈ క్రమంలోనే ఇది ఐపీఎల్ లో గుజరాత్ కు 8 లేదా అంతకంటే తక్కువ బ్యాటింగ్ ఆర్డర్ లో రెండో అత్యధిక పార్ట్ నర్ షిప్ గా నిలిచింది. ఇక రషీద్- అల్జారీ జోసెఫ్ గతంలో 8వ వికెట్ కు 88 పరుగులు జోడించారు. ఇది టాప్ లో ఉంది. 2023లో ముంబయిపై ఈ ఫీట్ నమోదైంది.

## రిషబ్ పంత్, షమీలపై నిషేధం ముప్పు..

# ఉప్పల్‌లో అసలేం జరిగిందంటే..

**హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తీవ్ర ఉత్కంఠత చోటుచేసుకుంది. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్, స్టార్ బౌలర్ మహ్మద్ షమీ మైదానంలో అంపైర్లతో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటన ఐపీఎల్ నిబంధనల ఉల్లంఘన కిందకు వచ్చే అవకాశం ఉండటంతో, వీరిద్దరిపై మ్యాచ్ నిషేధం లేదా భారీ జరిమానా పడే అవకాశం ఉంది.**



టాస్ గెలిచిన లక్నో జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోగా, మహ్మద్ షమీ తన అమోఘమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను వణికించాడు. మొదటి ఓవర్ లోనే అభిషేక్ శర్మను సున్నా పరుగులకే అవుట్ చేసిన షమీ, మూడో ఓవర్ లో ప్రమాదకరమైన ట్రావిస్ హెడ్ ను కూడా పెవిలియన్ కు పంపాడు. తన నాలుగు ఓవర్ల కోటాను పూర్తి చేసిన షమీ, కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఇది సన్‌రైజర్స్‌పై ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత పొదుపైన బౌలింగ్ గణాంకాల్లో ఒకటిగా నిలిచింది.

### అంపైర్లతో వివాదం: అసలు కారణం ఇదే..!

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్ సమయంలో అసలు వివాదం మొదలైంది. షమీ తన నాలుగు ఓవర్ల బౌలింగ్‌ను ముగించి విశ్రాంతి కోసం మైదానం వెలుపలికి వెళ్తుండగా, అతని స్థానంలో మాథ్యూ బ్రీట్జ్కే ఫీల్డింగ్‌కు వచ్చాడు. అయితే, ఈ మార్పును అంపైర్లు అడ్డుకున్నారు. షమీని తిరిగి మైదానంలోకి రావాలని ఆదేశించడంతో అయోమయం నెలకొంది. ఈ క్రమంలో కెప్టెన్ రిషబ్ పంత్ అంపైర్ దగ్గరకు వెళ్లి చాలా ఆవేశంగా చర్చించడం కనిపించింది. పంత్ ప్రవర్తన, మాట తీరు అంపైర్లను అసహనానికి గురిచేసింది.

### ఐపీఎల్ నిబంధనలు, నిషేధం ముప్పు..

ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.3 ప్రకారం, మైదానంలో అంపైర్లతో లేదా ఇతర ఆటగాళ్లతో అసభ్య పదజాలం వాడటం లేదా అమర్యాదగా ప్రవర్తించడం లెవల్-1 నేరం కిందకు వస్తుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత రిఫరీ ఈ ఘటనను సమీక్షిస్తారు. ఒకవేళ పంత్ లేదా షమీ అంపైర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తేలితే, వారికి మ్యాచ్ ఫీజులో కోత విధించడమే కాకుండా, ఒకటి లేదా రెండు మ్యాచ్‌ల పాటు నిషేధం విధించే అవకాశం ఉంది.

### పుంజుకున్న సన్‌రైజర్స్ ఇన్నింగ్స్..

ఒకవైపు వివాదం నడుస్తున్నప్పటికీ, సన్‌రైజర్స్ బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతాయుతంగా ఆడారు. 31 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును వీరిద్దరూ ఆదుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి సన్‌రైజర్స్ 156 పరుగులు చేసి గౌరవప్రదమైన స్కోరు చేసింది. మైదానంలో జరిగిన ఈ ఘర్షణ లక్నో జట్టు ఏకాగ్రతను దెబ్బతీస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# IPLలో కొత్త సంచలనం- ఫాస్టెస్ట్ బంతి విసిరిన గుజరాత్ బౌలర్- ఎవరీ అశోక్ శర్మ




**తన విధ్వంసక బౌలింగ్‌తో బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్న గుజరాత్ బౌలర్- తన పేరిట భారీ రికార్డును కూడా సృష్టించుకున్న యువ పేస్ పేసర్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రస్తుతం ఒక యువ బౌలర్ చర్చనీయాంశంగా మారాడు. బుల్లెట్ లాంటి బంతులు సంధించి ప్రత్యర్థి బ్యాటర్లకు సవాల్ విసురుతున్నాడు. ఈ క్రమంలోనే 23ఏళ్లకే తన పేరిట ఐపీఎల్ లో ఓ అరుదైన రికార్డును లిఖించుకున్నాడు. అతడు మరెవరో కాదు, గుజరాత్ టైటాన్స్ బౌలర్ అశోక్ శర్మ. ఇటీవల రాజస్థాన్ తో మ్యాచ్ లో అతడు సంధించిన ఓ బంతి గంటకు 154.2 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఈ సీజన్ లో అత్యధిక వేగవంతమైన బంతి సంధించిన బౌలర్ గా రికార్డ్ కొట్టాడు. మరి ఈ అశోక్ శర్మ ఎవరు? ఎక్కడ్నుంచి వచ్చాడో తెలుసా

ఎవరీ అశోక్ శర్మ

23 ఏళ్ల అశోక్ శర్మ స్వస్థలం రాజస్థాన్. దేశవాళీ క్రికెట్‌లో కూడా అతను రాజస్థాన్ జట్టుకే ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 'సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ' అతని కెరీర్‌లో కీలక కొత్త మలుపు. ఈ టోర్నమెంట్‌లో అశోక్ 10 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అంతేకాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ 7 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి తన సత్తా చాటుకున్నాడు.

'నెట్ బౌలర్' నుంచి 'స్పీడ్ స్టార్'!

అశోక్‌కు ఈ గుర్తింపు అంత సులభంగా దక్కలేదు. గతంలో అతను రాజస్థాన్ రాయల్స్ జట్టులో 'నెట్ బౌలర్'గా పనిచేశాడు. 2022 వేలంలోనే కోల్‌కతా నైట్ రైడర్స్ అతన్ని రూ. 55 లక్షలకు కొనుగోలు చేసింది. కానీ, అతడికి బరిలో దిగే అవకాశం దక్కలేదు. దీంతో అశోక్ శర్మ తనను తాను ప్రపంచానికి పరిచయం చేసుకునేందుకు 2026 వరకు వేచి ఉండాల్సి వచ్చింది. గతేడాది మినీ వేలం సందర్భంగా గుజరాత్ కళ్లలో పడ్డాడు. దేశవాళీలో అతడి ప్రదర్శనకు ఫిదా అయిన గుజరాత్ అశోక్ ను రూ.90 లక్షలకు కొనుగోలు చేసింది. అలా కొనుగోలు చేసిన గుజరాత్ అతడిని ఈ సీజన్ లో తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దింపుతోంది. పంజాబ్ తో మ్యాచ్ లో అరంగేట్రం చేసిన అతడు ఆ మ్యాచ్ లో 1 వికెట్ దక్కించుకున్నాడు. ఇక నిన్నటి మ్యాచ్ లోనూ ఫామ్ లో ఉన్న హెట్ మయర్ ను పెవిలియన్‌కు చేర్చాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్ లో అరుదైన ఘనత సాధించిన లిస్ట్ లో చోటు దక్కించుకున్నాడు. 2026లో వేగవంతమైన బంతి సంధించిన బౌలర్ గా అశోక్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ అన్రిచ్ నోకియాను అధిగమించాడు.

IPL 2026లో అత్యంత వేగవంతమైన 5 బౌలర్లు అశోక్ శర్మ - గుజరాత్ టైటాన్స్ - 154.2 అన్రీచ్ నోకియా- లఖ్ నవూ సూపర్ జెయింట్స్ - 150.9 కార్తిక్ త్యాగి- కోల్‌కతా నైట్ రైడర్స్ - 149.7 కగిసో రబాడా- గుజరాత్ టైటాన్స్ - 149.1 జేమీ ఓవర్టన్- చెన్నై సూపర్ కింగ్స్ - 145.6

మూడో బౌలర్ గానూ అలాగే అంతర్జాతీయ క్రికెట్ లో అరంగేట్రం చేయకముందే బౌలింగ్ లో 150+ స్పీడ్ మార్క్ ... అందుకున్న భారత మూడో బౌలర్ గా రికార్డు కొట్టాడు. ఇంతకుముందు ఉమ్రాన్ మాలిక్ (2022), మయంక్ యాదవ్ (2024) ఈ ఘనత సాధించారు.

ఓవరాల్ లిస్ట్

ఇక చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని విసిరిన రికార్డు ఆస్ట్రేలియాకు బౌలర్ షాన్ టైట్ పేరిట ఉంది. అతడు 2011 సీజన్‌లో గంటకు 157.71 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. అతని తర్వాతి స్థానాల్లో జెరాల్డ్ కోయెట్జీ (2024లో 157.4 ), లాకీ ఫెర్గూసన్ (2022లో 157.3 ఉన్నారు. ఈ లిస్ట్ లో మూడు, నాలుగు స్థానాల్లో వరుసగా భారత పేసర్లు చోటు దక్కించుకున్నారు. ఉమ్రాన్ మాలిక్ 157.00 (2022లో) మూడో ప్లేస్ , మయాంక్ యాదవ్ 156.7 (2024) నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. ఇక అన్రీచ్ నోకియా 156.20 (2020లో) ఐదో ప్లేస్ లో ఉన్నాడు

## టీమ్ఇండియా టెస్టు భవిష్యత్తు కోసం బీసీసీఐ మాస్టర్ ప్లాన్

# కుర్రాళ్లకు బంపర్ ఆఫర్- లిస్టులో వైభవ్ సూర్యవంశీ కూడా!



టెస్టు క్రికెట్‌లో భారత్ పూర్వవైభవం కోసం బీసీసీఐ భారీ ప్రక్షాళన- లక్ష్మణ్ నేతృత్వంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సరికొత్త ప్లాన్

భారత క్రికెట్‌లో ప్రస్తుతం టీ20 ఫార్మాట్ హవా నడుస్తోంది. అయితే గతేడాది టీ20 వరల్డ్ కప్ గెలిచిన జోష్‌లో ఉన్న అభిమానులకు టెస్టు క్రికెట్ ఫలితాలు మాత్రం కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి జట్ల చేతిలో ఎదురైన పరాజయాలు టీమ్ఇండియా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో మన బ్యాటర్లు తడబడుతుండటం గమనించాల్సిన విషయం. ఈ నేపథ్యంలో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో రంగంలోకి దిగింది. రాబోయే పదేళ్లలో టెస్టు ఫార్మాట్‌లో తిరుగులేని జట్టును తయారు చేయడానికి ఒక సరికొత్త వ్యవస్థను రూపొందిస్తోంది.

కుర్రాళ్లకు అవకాశం-లక్ష్మణ్ ఆధ్వర్యంలో శిక్షణ

టెస్టు క్రికెట్ బలోపేతం కోసం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షిస్తున్నారు. కేవలం సీనియర్లపైనే ఆధారపడకుండా, తర్వాతి తరం ఆటగాళ్లను ఇప్పుడే సిద్ధం చేయాలని బోర్డు నిర్ణయించింది. దీనికోసం అండర్ 19 అలాగే అండర్ 25 విభాగాల్లోని ప్రతిభావంతులైన కుర్రాళ్లను ఎంపిక చేసి, వారికి రెడ్ బాల్ క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ముఖ్యంగా విభిన్నమైన పిచ్‌లపై ఆడేలా వారికి అనుభవాన్ని కల్పించడం ఈ మిషన్ ప్రధాన ఉద్దేశం.

వైభవ్ సూర్యవంశీ, ఆయుశ్ మాత్రేకు ఛాన్స్!

ఈ ప్రణాళికలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి కీలక స్థానం కల్పించారు. జూన్- జులై నెలల్లో 64 మంది యువ ఆటగాళ్లతో ఒక ప్రత్యేకమైన ఇంట్రా-జశీజు టోర్నీని నిర్వహించబోతున్నారు. ఇందులో వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే, సమీర్ రిజ్వీ వంటి కుర్రాళ్లు భాగం కానున్నారు. వీరిని నాలుగు జట్లుగా విభజించి మ్యాచ్‌లు ఆడిస్తారు. కేవలం వైట్ బాల్ క్రికెట్‌కే పరిమితం కాకుండా, సుదీర్ఘ ఫార్మాట్‌లో నిలకడగా రాణించేలా వీరిని తీర్చిదిద్దబోతున్నారు.

రెడ్ బాల్ మిషన్

వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇప్పటికే టీ20 ఫార్మాట్‌లో తనదైన ముద్ర వేసిన ఈ కుర్రాడు, ఐపీఎల్ 2026లో ఆడిన మొదటి రెండు మ్యాచ్‌లలోనే సత్తా చాటాడు. ఒక మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ బాదడమే కాకుండా, మరో మ్యాచ్‌లో 31 పరుగులతో రాణించి అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా అండర్ 19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ లో కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు చేసి రికార్డులను సృష్టించాడు. ఇలాంటి పవర్ఫుల్ బ్యాటర్లకు రెడ్ బాల్ క్రికెట్‌ను కూడా అలవాటు చేస్తే, వారు భవిష్యత్తులో పక్కా ప్రొఫెషనల్ ప్లేయర్లుగా మారుతారని బీసీసీఐ నమ్ముతోంది. అందుకే ఈ అగ్రెసివ్ బ్యాటర్లకు శిక్షణ ఇవ్వడంపై సెలెక్టర్లు ప్రత్యేక నిఘా పెట్టారు.

### ఆడని వాళ్లకు ప్రాధాన్యత!

ఈ 64 మంది ఆటగాళ్ల ఎంపిక కోసం సెలెక్టర్లు ఒక పక్కా ప్లాన్ వేశారు. అండర్-23 విభాగం నుంచి 25 మందిని, సీనియర్ సెలెక్షన్ కమిటీ ద్వారా మరో 25 మందిని ఎంపిక చేస్తారు. అయితే ఇక్కడ ఒక కండిషన్ ఉంది. ఈ 50 మంది ఆటగాళ్లు ఐపీఎల్ ఆడని వారై ఉండాలి. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే వంటి దేశవాళీ టోర్నీల్లో రెడ్ బాల్‌తో రాణించిన వారికే ఇక్కడ ప్రాధాన్యత లభిస్తుంది. మిగిలిన 14 స్థానాలను వైభవ్ వంటి ఐపీఎల్ ఆడే టాలెంటెడ్ కుర్రాళ్లతో భర్తీ చేస్తారు. ఐపీఎల్ ముగిసిన వెంటనే వీరందరికీ శిక్షణ శిబిరాలు మొదలవుతాయి.

గంభీర్ పర్యవేక్షణలోనే ఈ ప్రణాళికలు

ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అభిప్రాయాలకు అనుగుణంగానే ఈ ప్లాన్ సిద్ధమైంది. టెస్టు క్రికెట్‌లో భారత జట్టు ఎదుర్కొంటున్న లోపాలను సరిదిద్దడానికి యువ రక్తం అవసరమని వారు భావిస్తున్నారు. అందుకే అండర్ 25 విభాగం నుంచి ఒక 'ఎమర్జింగ్' టీమ్‌ను తయారు చేసి, వారిని ఇండియా-ఏ పర్యటనలకు షాడో టూర్లకు పంపనున్నారు. సీనియర్ జట్టు ఎక్కడైతే సిరీస్ ఆడుతుందో, అక్కడి పరిస్థితులకు అలవాటు పడేలా ఈ యువ జట్టును కూడా ముందే పంపడం ఈ వ్యూహంలో ఒక భాగం.

### శ్రీలంక పర్యటనతో!

ఈ ఇంట్రా జశీజు టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారి నుంచి 25 మందిని కోర్ గ్రూప్‌గా ఎంపిక చేస్తారు. ఐపీఎల్ 2026 ముగిసిన వెంటనే ఇండియా అండర్ 19, ఎమర్జింగ్ (అండర్ 25) జట్లు శ్రీలంక పర్యటనకు వెళ్లనున్నాయి. అక్కడ నాలుగు రోజుల మ్యాచ్‌లను ఆడిస్తారు. దీనివల్ల కుర్రాళ్లకు అంతర్జాతీయ స్థాయిలో రెడ్ బాల్ క్రికెట్ ఆడిన అనుభవం వస్తుంది. ఇలా నిరంతరాయంగా పర్యటనలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో సీనియర్ జట్టులో ఖాళీ ఏర్పడితే వెంటనే భర్తీ చేసేలా ఒక పైప్‌లైన్‌ను బీసీసీఐ నిర్మిస్తోంది. ఈ మధ్యకాలంలో చాలామంది ఆటగాళ్లు కేవలం ఐపీఎల్ మీదే ఫోకస్ పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కానీ బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవడంతో రంజీ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీల ప్రాముఖ్యత పెరగనుంది. ఐపీఎల్ ఆడని వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, టెస్టు క్రికెట్ ఆడాలనుకునే కుర్రాళ్లకు ఇది గొప్ప వరంగా మారనుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com